www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -313 బుధవారం18 ఫిబ్రవరి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా హైదరాబాద్

## బయో ఏషియా సదస్సు ప్రారంభంలో సిఎం రేవంత్

**నాణ్యమైన విద్యాసంస్థలకు నెలువుగా నగరం**

**జీవవిజ్ఞాన రంగంలో రూ.73,000 కోట్లకు పైగా పెట్టుబడులు**

**రెండేళ్లుగా స్పష్టమైన విజన్‌తో ముందుకు వెళుతున్నాం**




హైదరాబాద్, **ఫిబ్రవరి 17ప్రజావినికిడి,**
హైదరాబాద్ అంటే చార్మినార్.. బిర్యానీ.. ఫార్మా.. సాఫ్ట్‌వేర్ అని గుర్తు.. కానీ ఇవాళ గ్లోబల్ మాన్యుఫాక్చర్‌కి కేంద్రంగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాణ్యమైన విద్యాసంస్థలు.. ఇక్కడ ఉన్నాయి.. హైదరాబాద్ క్యాపబుల్ సెంటర్‌గా మారిందన్నారు. హైటెక్స్‌లో బయో ఏషియా 2026 సదస్సును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ముందస్తు విజన్, పాలసీతో ముందుకు వెళుతున్నామని అన్నారు. గత రెండు సంవత్సరా ల్లోనే, జీవవిజ్ఞాన రంగంలో రూ.73,000 కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. కొద్ది వారాల క్రితం **మిగతాది 2లో..**

## ఫ్రాన్స్ భారత్‌కు దశాబ్దాలుగా వ్యూహాత్మక భాగస్వామి

**ఫ్రాన్స్ సహకారంతో ఎవరెస్ట్ అంత ఎత్తుకు వెళ్లే హెలికాప్టర్ తయారుచేస్తాం: మోదీ**

**ముంబైలో ద్వైపాక్షిక అంశాలపై మోదీ, మేక్రాన్ చర్చలు**

**భారత్, ఫ్రాన్స్ సంబంధాలు ప్రత్యేకమైనవి అన్న మోదీ**



**ఫిబ్రవరి 17ప్రజావినికిడి,**
ఫ్రాన్స్ సహకారంతో ఎవరెస్ట్ అంత ఎత్తుకు వెళ్లగలిగే హెలికాప్టర్‌ను తయారుచేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ముంబైలోని లోక్ భవన్‌లో సమావేశమైన ప్రధాని మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ద్వైపాక్షిక అంశాలపై చర్చించారు. అంతకుముందు, కర్ణాటకలోని వేమగల్‌లో ఎయిర్ బస్ హెచ్-125 హెలికాప్టర్ల తయారీ అసెంబ్లీ లైన్‌ను మోదీ, మేక్రాన్ కలిసి వర్చువల్‌గా ప్రారంభించారు.ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, భారత్, ఫ్రాన్స్ సంబంధాలు ప్రత్యేకమైనవని అన్నారు. ఆ దేశం దశాబ్దాలుగా భారతదేశానికి వ్యూహాత్మక భాగస్వామిగా ఉందని అన్నారు. కాగా, మేక్రాన్ తన పర్యటనలో భాగంగా ఢిల్లీలో జరగనున్న 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో పాల్గొననున్నారు. మేక్రాన్ నేటి నుంచి మూడు రోజుల పాటు భారత్‌లో పర్యటించనున్నారు.

## నాలుగు వారాల్లో లొంగిపోండి

**ప్రత్యూష మృతి కేసులో నిందితుడు సిద్ధార్థ రెడ్డికి సుప్రీం ఆదేశం**

**హైకోర్టు తీర్పుతో ఏకీభవించిన సుప్రీం ధర్మాసనం**

**రెండేండ్ల జైలు శిక్ష ఖరారు**

**ప్రత్యూష ఆత్మహత్య కేసులో దాదాపు 24 ఏళ్ల తరువాత తుది తీర్పు**

**2002లో సిద్ధార్థ రెడ్డితో కలిసి ఆత్మహత్యకు పాల్పడ్డ ప్రత్యూష**



## 19న ఢిల్లీకి సిఎం రేవంత్

**కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీకి పిలుపు**

**కేబినెట్‌లో మార్పులు, చేర్పులుపై ఊహాగానాలు**

హైదరాబాద్, **ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ బృందం ఈ నెల 19న ఢిల్లీకి వెళ్లనుంది. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మారుతున్న రాజకీయ సమీకరణలు, పార్టీ బలోపేతం , భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు ఏఐసీసీ అగ్ర నాయకత్వం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రివర్గంలోని పలువురు కీలక మంత్రులు ఈ పర్యటనలో పాల్గొనబోతున్నారు. వీరితో పాటు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా ఈ సమావేశంలో భాగస్వామి కానున్నారు. 19వ తేదీ ఉదయం ఢిల్లీకి చేరుకోనున్న వీరు,**మిగతాది 2లో..**



## విశాఖకు రాష్ట్రపతి

**స్వాగతం పలికిన గవర్నర్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష-2026లో ముఖ్య అతిథిగా హాజరు**

**నగరంలో కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు**

**మిలన్ పరేడ్‌తో పాటు పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న రాష్ట్రపతి**

విశాఖపట్నం **ఫిబ్రవరి 17ప్రజావినికిడి,**
భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విశాఖపట్నం చేరుకున్నారు. నగరంలోని ఐఎన్ఎస్ డేగా నౌకాదళ విమానాశ్రయానికి ప్రత్యేక విమానంలో వచ్చిన ఆమెకు రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి సాదరంగా స్వాగతం పలికారు. ఎంపీ శ్రీభరత్, మేయర్ పీలా శ్రీనివాస్, **మిగతాది 2లో..**



## ముమ్మాటికీ కెసిఆర్ మాత్రమే తెలంగాణ జాతిపిత

**తెలంగాణ భవన్‌లోకెసిఆర్ జన్మదిన వేడుకలు**

**72 కిలోల కేక్ కట్ చేసిన పార్టీ నేతలు**

**తెలంగాణ ఉద్యమ నేపథ్య పాటలు, డాక్యుమెంటరీ విడుదల**

**కెసిఆర్ మళ్లీ సిఎం అవుతారన్న మాజీమంత్రి తలసాని**

**ముమ్మాటికీ కెసిఆర్ మాత్రమే తెలంగాణ జాతిపిత అన్న కెటిఆర్**

హైదరాబాద్,
**ఫిబ్రవరి 17ప్రజావినికిడి,**
బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మంగళవారం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. మాజీమంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ , యువ నాయకులు తలసాని సాయి కిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అతిథులుగా **మిగతాది 2లో..**




## మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు సీఎం కప్

**తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి సాంకేతిక హంగులు**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



హైదరాబాద్,**ఫిబ్రవరి 17ప్రజావినికిడి,** తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి ప్రోత్సాహం ఇచ్చే లక్ష్యంతో నిర్వహిస్తున్న రెండో విడత సీఎం కప్ 2025 -26 కు సాంకేతిక హంగులు సమకూర్చి క్రీడాకారులకు ఇష్టమైన సమాచార వ్యవస్థ ఏర్పాటు చేయడం సంతోషకరమని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్లో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండో విడత సిఎం కప్ ఆప్‌ను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి**మిగతాది 2లో..**

## గత ప్రభుత్వం తెచ్చిన ఆ జీవో పిల్లలను స్కూళ్లకు దూరం చేసింది : నారా లోకేశ్



# విశాఖకు రాష్ట్రపతి

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నతాధికారులు కూడా రాష్ట్రపతిని ఆహ్వానించిన వారిలో ఉన్నారు.

మంగళవారం (ఫిబ్రవరి 18) విశాఖ తీరంలో జరగనున్న ప్రతిష్ఠాత్మక 'అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష–2026'కు రాష్ట్రపతి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. భారత సాయుధ దళాల సుప్రీం కమాండర్‌గా ఆమె ఈ సమీక్షను పర్యవేక్షిస్తారు. ఈ కార్యక్రమంలో భారత నౌకాదళంతో పాటు పలు విదేశీ యుద్ధనౌకలు కూడా పాల్గొంటాయి.ఈ పర్యటనలో భాగంగా, ఫిబ్రవరి 19న జరిగే 'మిలన్ అంతర్జాతీయ సిటీ పరేడ్', 20న నిర్వహించే 'కాన్‌క్లేవ్ ఆఫ్ చీఫ్స్' కార్యక్రమాల్లో కూడా రాష్ట్రపతి పాల్గొంటారు. ఆమె పర్యటన నేపథ్యంలో విశాఖ నగరంలో పోలీసులు, నౌకాదళ అధికారులు పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ అంతర్జాతీయ ఈవెంట్, భారత నౌకాదళ శక్తిసామర్థ్యాలను ప్రదర్శించడంతో పాటు, మిత్రదేశాలతో సంబంధాలను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

# 19న ఢిల్లీకి సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)


కాంగ్రెస్ అగ్ర నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ , కేసీ వేణుగోపాల్‌తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. రాష్ట్రంలో పాలన మొదలై రెండేళ్లు దాటిన క్రమంలో, క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితిపై నివేదిక ఇవ్వనున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఈ భేటీ తర్వాత తెలంగాణ క్యాబినెట్‌లో మార్పులు లేదా చేర్పులు ఉండొచ్చనే ఊహాగానాలు కూడా రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి.

ఖాళీల భర్తీతో పాటు పలువురి మంత్రి పదవుల్లో మార్పులు చేర్పులు చోటుచేసుకునే వీలుందని అంటున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలవుతున్న సంక్షేమ పథకాలు, ముఖ్యంగా గ్యారెంటీల అమలు తీరుపై అధిష్టానం సమీక్షించనుంది. అలాగే ఇటీవల వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాలపైనా కాంగ్రెస్ అగ్రనాయకత్వం సంతృప్తితో ఉంది. ప్రభుత్వ పనితీరుతో పాటు పార్టీ నిర్మాణం, సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేయడం , పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీపై అధిష్టానం దిశానిర్దేశర చేయనుంది. అలాగే విపక్షాల విమర్శలను సమర్థవంతంగా తిప్పికొట్టడం , భవిష్యత్తు ఎన్నికల వ్యూహాల గురించి రాహుల్ గాంధీ స్వయంగా నాయకులకు సూచనలు చేసే అవకాశం ఉంది. కాంగ్రెస్ అధిష్టానం ప్రస్తుతం వివిధ రాష్ట్రాల నాయకులతో వరుస సమావేశాలు నిర్వహిస్తోంది. అందులో భాగంగానే 19వ తేదీ ఉదయం తెలంగాణ నేతలతో సమావేశమై, అదే రోజు సాయంత్రం మహారాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంతో భేటీ కానుంది. రాష్ట్రంలో పార్టీ స్థితిగతులను మెరుగుపరచడంతో పాటు, ప్రభుత్వం , పార్టీ మధ్య సమన్వయాన్ని పెంచడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది.

# కృత్రిమ మేధ కళ్లద్దాలు

## ఐఏ అద్దాలతో దర్శనమిచ్చిన ప్రధాని మోడీ

ముంబై, **ఫిబ్రవరి 17ప్రజావినికిడి,**



భారత్ ఆతిథ్యమిస్తున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో–2026, సమిట్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ సదస్సు జరుగుతోన్న వేళ మన స్టార్టప్ 'సర్వం ఏఐ' చేసిన ప్రకటన వార్తల్లో నిలిచింది. త్వరలో ఏఐ స్మార్ట్ గ్లాసెస్ తీసుకువస్తామని వెల్లడించింది. ఆ అద్దాలు ధరించిన ప్రధాని మోదీ ఫొటో ఇప్పుడు నెట్టింట్లో వైరల్‌గా మారింది. కాగా...కృత్రిమ మేధ రంగంపై విస్తృతంగా చర్చించేందుకు, అత్యాధునిక ఆవిష్కరణలపై అవగాహన కల్పించే లక్ష్యంతో భారత్‌లో ఏఐ సమిట్ జరుగుతోంది. ఏఐ ప్రయాణంలో భారత్ ముందు వరుసలో నిలిచిందని, దాని పురోగతి.. లక్ష్యం, బాధ్యతలను ప్రతిబింబిస్తుందని ఇప్పటికే మోదీ పేర్కొన్న సంగతి తెలిసిందే. బెంగళూరు కేంద్రంగా 2023లో వివేక్ రాఘవన్, ప్రత్యూష్ కుమార్ ఈ సర్వం ఏఐని స్థాపించారు. గ్లాసెస్ గురించి ప్రత్యూష్ ఒక వీడియోను షేర్ చేశారు. ఆ గ్లాసెస్‌కు 'సర్వం కేజ్' అని పేరుపెట్టారు. ఆ తర్వాత మోదీ ఆ అద్దాలను ధరించిన ఫొటోను షేర్ చేశారు. 'వాటిని ధరించిన మొదటి వ్యక్తి ఎవరో తెలుసా..? ప్రధానమంత్రి' అని ప్రత్యూష్ తన పోస్టులో రాసుకొచ్చారు. అది ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో దిగిన చిత్రంగా తెలుస్తోంది. సర్వం కేజ్ కళ్లద్దాలను భారత్‌లోనే అభివృద్ధి చేశామని కుమార్ వెల్లడించారు. ఇది తొలి స్వదేశీ ఏఐ హార్డ్‌వేర్ అని పేర్కొన్నారు. 'ఇది యూజర్ రియల్ వరల్డ్‌లో చూసేవాటిని గమనిస్తుంది.. అర్థం చేసుకుంటుంది.. ప్రతిస్పందిస్తుంది.. క్యాప్చర్ చేస్తుంది' అని వాటి పనితీరు గురించి వివరించారు. త్వరలో వాటికి చాట్ ఫీచర్‌ను కూడా తీసువస్తామని చెప్పారు. ఏఐ గ్లాసెస్‌ను తమ అవసరాలకు అనుగుణంగా కస్టమైజ్ చేసుకోవచ్చు. మేలో ఈ ప్రొడక్ట్ మార్కెట్‌లోకి రానుంది.ప్రపంచవ్యాప్తంగా ఈ స్మార్ట్ గ్లాసెస్ పై ఆసక్తి పెరుగుతోంది. మెటా ఇప్పటికే 'రేబ్యాన్ మెటా' పేరిట గ్లాసెస్‌ను లాంచ్ చేసింది. 2025లో 7మిలియన్ల గ్లాసెస్‌ను విక్రయించింది. త్వరలో యాపిల్ సంస్థ కూడా ఈ తరహా గ్లాసెస్‌ను తీసుకురానుంది. భారత వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఏఐ నమూనాలపై పనిచేస్తోన్న సంస్థల్లో సర్వం కూడా ఒకటి. ఈ సంస్థ ఇప్పటికే సర్వం అక్షర్ , సర్వం స్టూడియో సారస్ వీ3 ని తీసుకువచ్చింది.

# మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు సీఎం కప్

(మొదటి పేజీ తరువాయి)

వాకిటి శ్రీహరి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ఎండి డాక్టర్ సోని బాలాదేవి లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ క్రీడా రంగానికి పెద్ద పీట వేసే లక్ష్యంతో మట్టిలో మాణిక్యాలను గుర్తించే విధంగా తెలంగాణ క్రీడా శాఖ సీఎం కప్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. యువకులు, విద్యార్థులు వ్యసనాల బారిన పడకుండా మైదానాలకు తరలి రావాలన్న ప్రభుత్వ లక్ష్యం మేరకు నిర్వహిస్తున్న ఈ పోటీల్లో దాదాపు నాలుగున్నర లక్షల మంది క్రీడాకారులు గ్రామీణ మండల అసెంబ్లీ జిల్లా స్థాయిలో పాల్గొని అందులోంచి 22,000 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షణీయమని అన్నారు.క్రీడాకారులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియజేసే విధంగా సీఎం కప్ గేమ్స్ పేరిట నీలమణి యాప్ ద్వారా ఏఐ కాల్ సెంటర్ ద్వారా 24 గంటల సమాచారాన్ని క్రీడాకారులకు అందుబాటులో ఉంచడం అభినందనీయమని అన్నారు. 44 క్రీడాంశాలు 12 జిల్లాల వ్యాప్తంగా జరుగుతున్న ఈ పోటీలు విజయవంతం కావాలని ఈ క్రీడలనుంచి మంచి ఛాంపియన్లు వృద్ధిలోకి రావాలని ఆయన అభిలాషించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు పలువురు పాల్గొన్నారు.

# క్యూర్ పరిధిలోఇందిరమ్మ ఇండ్లు

## హౌసింగ్ పాలసీపై అధికారులతో మంత్రుల సమీక్ష

హైదరాబాద్,**ఫిబ్రవరి 17ప్రజావినికిడి,** హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల క్యూర్ (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ)పరిధి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించి వచ్చే మార్చి చివరినాటికి లబ్దిదారుల ఎంపిక పక్రియను పూర్తి చేస్తామని ప్రకటించారు. మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తి, పూర్తయిన ఇండ్ల కేటాయింపు తదితర అంశాలపై మంగళవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు డి. శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ తో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో హౌసింగ్ కార్యదర్శి విపి గౌతమ్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, మూడు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు పాల్గొన్నారు. పట్టణాల్లోని మురికివాడల్లో జీవనం కొనసాగిస్తున్న పేదలు అక్కడే ఉండడానికి ఇష్టపడు తున్నారని ముఖ్యంగా హైదరాబాద్ నగరానికి దూరంగా ఇండ్లు నిర్మించి ఇస్తే తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశంతో ఇండ్లు తీసుకోవడానికి ఆసక్తి చూపడం లేదని హైదరాబాద్‌కు దూరంగా గతంలో 42వేల ఇండ్లను నిర్మించగా అందులో సగం మంది మాత్రమే అక్కడ నివసిస్తున్నారని ఇటీవల నిర్వహించిన క్షేత్రస్థాయి సర్వేలో తేలిందని సమావేశంలో అధికారులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు

# గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)



దావోస్‌లో మా కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రకటించాం.. జీనోమ్ వ్యాలీని విస్తరించాం.. ప్రపంచ స్థాయి పరిశోధన, ఆవిష్కరణలకు 'వన్–బయో'ను ప్రారంభించాం.. గ్రీన్ ఫార్మా సిటీని వేగవంతం చేసాం? అనేక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లను ఆహ్వానించామని తెలిపారు. ఇది సాధారణ అభివృద్ధి కాదు.. ఇది దృఢమైన దృష్టి ఫలితమని వెల్లడించారు. దానికి ప్రత్యక్ష సాక్ష్యం బయోఏషియా 2026 అని సీఎం తెలిపారు. ఈ సభను చూస్తుంటే నేను గర్వంగా చెప్పగలను.. బయోఏషియా తన పేరును దాటి, బయో–వరల్డ్‌గా మారుతోందని సీఎం రేవంత్ తెలిపారు. ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా ఉన్న 500 ప్రముఖ సంస్థలకు చెందిన 4,000 మందికి పైగా ప్రతినిధులు ఇక్కడ హాజరయ్యారు.. ఫార్మా, బయోసైన్సెస్, బయోటెక్, బల్క్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, ఆరోగ్య రంగాల్లో ప్రముఖులు, బిజినెస్ లీడర్స్ మనతో ఉన్నారని తెలిపారు. సైన్స్, ఏఐ బయోటెక్ వంటి రంగాల్లో ప్రముఖులను కలిసినప్పుడు అసాధారణమైన ఫలితాలు వస్తాయన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న బయోఏషియా సదస్సు దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం లాంటి అంతర్జాతీయ గుర్తింపు పొందుతుందన్న నమ్మకం నాకు ఉందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణతో పాటు ముఖ్యంగా జీవవిజ్ఞాన రంగంపై మా దృష్టిని మీతో పంచుకుంటాను. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడం మా లక్ష్యమన్నారు. ప్రస్తుత జీవ విజ్ఞాన ధోరణులను చూస్తే పరిశోధన సంస్థలు, కార్పొరేట్లు, స్టార్టప్‌లు, చిన్న మధ్య తరహా సంస్థలు, ప్రభుత్వం మధ్య బలమైన భాగస్వామ్యం అవసరమని తెలిపారు. మీరు విశ్వసనీయమైన, స్థిరమైన, భవిష్యత్తు కోసం మంచి వాతావరణాన్ని కోరుకుంటున్నారు. తెలంగాణ అలాంటి వాతవరణాన్ని కల్పిస్తుంది. దీనికి సమాధానం హైదరాబాదేనని అన్నారు. బల్క్ డ్రగ్స్ నుండి బయాలజిక్స్ వరకు, తయారీ నుండి ఆవిష్కరణ వరకు, భారతదేశం నుండి ప్రపంచ స్థాయి వరకు తెలంగాణ ముందుకు సాగుతోందన్నారు. మేము కేవలం భారతదేశంలోనే పోటీ పడటం లేదు, ప్రపంచంలోని అగ్రగామి క్లస్టర్లతో పోటీ పడుతున్నామని తెలిపారు. హైదరాబాద్ ఇప్పటికే గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు ప్రాధాన్య గమ్యస్థానంగా మారిందన్నారు. ఇప్పుడు మనం కలిసి దీన్ని సమగ్ర జీవవిజ్ఞాన రంగానికి ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దుదామని చెప్పారు.ఇక్కడ పెట్టుబడులు పెట్టండి,మీ ఉఅఅలను స్థాపించండి, ఆవిష్కరణ కేంద్రాలను నిర్మించండని కోరారు. మాలిక్యూల్స్ , ఔషధాలను డిజైన్ చేయండి , క్లినికల్ అనలిటిక్స్‌ను నడపండి, ఏఐ ఎ÷–లాట్‌ఫారమ్‌లను అభివృద్ధి చేయండి, డిజిటల్ తయారీని ముందుకు తీసుకెళ్లండని వెల్లడించారు. మా ప్రభుత్వం, అధికారులు, శాస్త్రవేత్తలు, నైపుణ్యంతో కూడిన యువత మీ విజయానికి భాగస్వాములుగా ఉంటారని సీఎం రేవంత్ తెలిపారు. మనమంతా కలిసి పనిచేస్తే హైదరాబాద్ ప్రపంచ వ్యాక్సిన్ రాజధానిగా ఉన్న స్థితి నుండి ప్రపంచ జీవవిజ్ఞాన రాజధానిగా ఎదుగుతుందని తెలిపారు. ప్రపంచానికి తెలంగాణ సిద్ధంగా ఉంది. తెలంగాణ అంటే వ్యాపారం.. తెలంగాణ ఎదుగుతోంది.. ఈ ఎదుగుదలలో మీరు భాగస్వాములుకండి.. అని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు.

# ముమ్మాటికీ కెసిఆర్ మాత్రమే తెలంగాణ జాతిపిత

(మొదటి పేజీ తరువాయి)

హాజరయ్యారు.కేసీఆర్ 72 వ జన్మదినాన్ని పురస్కరించుకుని 72 కిలోల భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, తెలంగాణ ఉద్యమం నేపథ్యంతో రూపొందించిన పాటలు, డాక్యుమెంటరీని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తన ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తి గా కేసీఆర్‌చరిత్రలో నిలిచిపోతారని అన్నారు.పదేళ్ల పాలనలో దేశం అబ్బురపడే విధంగా అనేక పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ దక్కుతుందని పేర్కొన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అధికారంలో ఉన్నామని దౌర్జన్యాలు చేస్తామంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలకు గతంలో ఏ ముఖ్యమంత్రి ప్రచారం చేయలేదని, కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రచారం నిర్వహించిన, దౌర్జన్యాలు, బెదిరింపులకు పాల్పడిన చెప్పుకోదగ్గ ఫలితాలు కాంగ్రెస్ పార్టీ సాధించలేదని విమర్శించారు. మూడేళ్ళ తర్వాత వచ్చేది తమ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, సుధీర్ రెడ్డి, తెలంగాణ భవన్ ఇంచార్జి రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉద్యమ కారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏ జాతి నీది? ఏ జాతికి జాతిపిత అని అడిగిన సన్నాసికి ఇవన్నీ చెప్తా ఉన్నా. తెలంగాణలో రెండే జాతులు ఉన్నాయి. ఒకటి తెలంగాణ వాదుల జాతి, రెండవది తెలంగాణ ద్రోహుల జాతి. మాది ఫైటెర్ల జాతి, మీది ట్రెయిటర్ల (ద్రోహుల) జాతి. మాది కేసీఆర్ లాంటి÷టైర్ల జాతి, నీది మరి ట్రెయిటర్ల జాతి'గుర్తుపెట్టుకో.. కేసీఆర్ ఎన్నడూ చెప్పుకోలేదు నేను జాతిపితనని. ప్రజలు పిలుచుకున్నారు. ఎవరైతే స్వాతంత్ర్యం తెచ్చిండో తమ జాతికి, ఆయనను జాతిపితగా ప్రజలు పిలుచుకుంటున్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. పెద్దమనిషి, మా తెలంగాణకు బాపు లాంటి పెద్దమనిషి కాబట్టే ఇవాళ మేము గర్వంగా చెప్తున్నాం సర్వసాధారణంగా ఏ తండ్రి అయినా ఆ కొడుకుకు, ఆ పిల్లలకు హీరోగా ఉంటారు. కానీ నా తండ్రి ఇవాళ తెలంగాణకు హీరో, అది తెలంగాణ జాతికి మొత్తానికి హీరో. ఇది వాస్తవం. కొంతమంది మాట్లాడుతున్నారు ఆనవాళ్లు చెరిపేస్తామని. కేసీఆర్ జన్మదిన సందర్భంగా నేను చెప్తా ఉన్నా తెలంగాణనే కేసీఆర్ ఆనవాళ్లు కదా..! తెలంగాణ రాష్ట్రమే కేసీఆర్ ఆనవాళ్లు కదా..! దాన్ని ఎట్లా చెరిపేస్తావురా సన్నాసి..? నువ్వు మమ్మల్ని ఎన్ని తిట్టినా, ఎన్ని బూతులు మాట్లాడినా ఒకటి మాత్రం వాస్తవం.. ఆయన ఒక శిఖరం, నువ్వు ఒక శునకం. నీ స్థాయి గదే, నీ బతుకు గదే. అందుకే నీకంటే ఇవాళ తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డకు తెలుసనన్నారు.

# నాలుగు వారాల్లో లొంగిపోండి

## ప్రత్యూష మృతి కేసులో నిందితుడు సిద్ధార్థ రెడ్డికి సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ:**ఫిబ్రవరి 17ప్రజావినికిడి,**

తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమతో పాటు దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన సినీ నటి ప్రత్యూష మృతి కేసులో దాదాపు 24 ఏళ్ల తరువాత తుది తీర్పు వెలువడింది. ఈ కేసులో నిందితుడుగా ఉన్న సిద్ధార్థ రెడ్డి నాలుగు వారాల్లో పోలీసుల ముందు లొంగిపోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ కేసులో రాష్ట్ర హైకోర్టు (ఉమ్మడి ఏపి హైకోర్టు) విధించిన రెండేళ్ల జైలు శిక్షను సమర్థించింది. ప్రత్యూష మరణానికి సంబంధించి చార్జ్ షీట్ లో పొందుపరిచిన మొత్తం 12 అంశాలను పరిగణలోకి తీసుకొని తీర్పును వెలువరించింది. ఈ కేసులో హైకోర్టు విధించిన శిక్షను సవాల్ చేస్తూ 2012 జనవరిలో సిద్ధార్థ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అలాగే ప్రత్యూష పై అత్యాచారం చేసి చంపారని ఆమె తల్లి సరోజినీ దేవి సుప్రీంకోర్టులో పిటిషన్ వేసారు. అప్పటి నుంచి 14 ఏళ్లగా ఈ కేసులో 17 పర్యాయాలు సుప్రీంకోర్టు ధర్మాసనం వాదనలు వింది. చివరగా గతేడాది నవంబర్ లో 19న ఇరు వైపు సుదీర్ఘ వాదనల అనంతరం విచారణను రిజర్వ్ చేసింది. మంగళవారం జస్టిస్ రాజేశ్ బిందాల్, జస్టిస్ మన్మోహన్‌ల ద్విసభ్య ధర్మాసనం తీర్పును వెలువరించింది.

ఇరువైపు వాదనల అనంతరం 12 అంశాలను పరిగణలోకి తీసుకొని నిందితుడు సిద్ధార్థ రెడ్డికి హైకోర్టు విధించిన రెండేండ్ల జైలు శిక్షను సమర్థిస్తున్నట్లు వెల్లడించింది. 'గొంతు కోసి చంపడం వల్ల హత్య జరిగిందని ఆరోపణ తోసిపుచ్చుతున్నాం. కంటి, వైద్య ఆధారాలు విష ప్రయోగం వల్ల మరణాన్ని రుజువు చేస్తున్నాయి. ప్రత్యూష తల్లి ఆరోపించినట్టు నిందితుడిపై అత్యాచార నేరం నిర్ధారణ కాలేదు. అయితేడ సిద్ధార్థ న్యూరాన్ టోన్ కొనుగోలు చేశారని తేలింది. తద్వారా ఆత్మహత్యకు తను ప్రేరేపించడం నిరూపితమైంది.' అని ధర్మాసనం తీర్పులో కాపీలోని ముఖ్య అంశాలను చదివి వినిపించింది. మరోవైపు డాక్టర్ మునిస్వామి అనైతిక పోస్ట్ మార్టం రిపోర్ట్ ను అందించారని ఆగ్రహం వ్యక్తం చేసింది. తద్వారా ఈ రిపోర్ట్ ముందస్తు, ఉద్దేశపూర్వకంగా ప్రచురించడం వల్ల కలిగే పరిణామాలపై కోర్టు మందలించింది. 'ఇద్దరు కలిసి చేసుకున్న ఆత్మహత్య ఒప్పందంలో జీవించి ఉన్న భాగస్వామి చట్టపరంగా దోషి. ఈ కారణాల వల్ల ఈ కేసును కొట్టి వేస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ కేసులో అప్పీల్‌దారు అయిన సిద్ధార్థ రెడ్డి నాలుగు వారాల్లో లొంగిపోవాలని ఆదేశిస్తున్నట్లు వెల్లడించారు.

### 2002 ఫిబ్రవరిలో ప్రత్యూష, సిద్ధార్థ రెడ్డి కలిసి ఆత్మహత్య యత్నం

ఇంటర్మీడియట్ చదివుతుండగానే సిద్ధార్థ రెడ్డితో ప్రత్యూష ప్రేమలో పడింది. ఆమె నటిగా మంచి అవకాశాలు అందుకుంటున్న సందర్భంలో ఇద్దరి మధ్య విభేదాలు మొదలయ్యాయి. దీంతో ఇద్దరు కలిసి మరణించాలని డిసైడ్ అయి, ఫిబ్రవరి 23, సాయంత్రం కూల్ డ్రింక్ లో విషం కలుపుకొని తాగారు. ప్రత్యూష మరునాడు చనిపోగా.. సిద్ధార్థ బతికాడు. దాదాపు 15 రోజుల పాటు హస్పిటల్ నుంచి సిద్ధార్థ మార్చి 9న డిశ్చార్జ్ అయ్యాడు. అయితే ప్రత్యూష ఆత్మహత్యకు సిద్ధార్థనే పురికొల్పాడని సీబీఐ రిపోర్ట్ ఇచ్చింది. ఈ రిపోర్ట్ ఆధారంగా సిద్ధార్థపై 306 (ఆత్మహత్యకు పురికొల్పడం), 309 (ఆత్మహత్యకు యత్నించడం) సెక్షన్ల కింద ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. ఈ కేసులో తొలత 2004 లో హైదరాబాద్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి సిద్ధార్థ కు ఐదేళ్ల కారాగారశిక్ష విధించారు. అలాగే రూ.5 వేల జరిమానా విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ తీర్పును హైకోర్టులో సవాల్ చేశాడు. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన హైకోర్టు శిక్ష కాలాన్ని రెండేండ్లకు తగ్గిస్తూ సిద్ధార్థకు డిసెంబర్ 28, 2011 లో ఉపశమనం కల్పించింది. అయినప్పటికీ ఈ కేసులో బెయిల్ కోరుతూడ 2012లో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అలాగే ప్రత్యూష తల్లి సరోజినీ దేవి హత్య కారణంగానే మృతి చెందారని ఆరోపిస్తూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ రెండు పిటిషన్లపై తాజాగా సుప్రీంకోర్టు తుది తీర్పు వెలువరించింది. హైకోర్టు విధించిన రెండేళ్ల జైలు శిక్ష సబబే అని వ్యాఖ్యానిస్తూ ఈ రెండు పిటిషన్లను ధర్మాసనం తోసిపుచ్చింది.

# గత ప్రభుత్వం తెచ్చిన ఆ జీవో పిల్లలను స్కూళ్లకు దూరం చేసింది: నారా లోకేశ్

అమరావతి**ఫిబ్రవరి 17ప్రజావినికిడి,**

గత ప్రభుత్వం 2019–24 సమయంలో జీవో 117 తీసుకురావడంతో పేద పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని, ఈ క్రమంలో ఎన్నికల సమయంలో తాము ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ప్రజాప్రభుత్వం వచ్చాక ఆ జీవోను రద్దు చేశామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ, గత ప్రభుత్వం నాడు–నేడు కార్యక్రమం చేపట్టిన తర్వాత కూడా 233 పాఠశాలలు మూసివేసే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.

అంతేకాకుండా పాఠశాల విద్యాభివృద్ధిలో వన్ క్లాస్ – వన్ టీచర్ విధానం చాలా కీలకమైందని, గతంలో 3 శాతం పాఠశాలల్లో మాత్రమే వన్ క్లాస్ – వన్ టీచర్ ఉంటే, ఇప్పుడు 33 శాతానికి పెంచామని అన్నారు. దీనిద్వారా పిల్లలకు మెరుగైన విద్య అందడంతో పరీక్షల్లో మెరుగైన ఫలితాలు వస్తాయని అన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు సంబంధించి ప్రధానంగా 5 అంశాలను పరిగణనలోకి తీసుకున్నామని అన్నారు.



ప్రధానంగా లీక్ ప్రూఫ్ బిల్డింగ్, పెయింట్స్, బెంచీలు, టాయ్‌లెట్స్, తాగునీరు అందించాలని నిర్ణయించామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు రేటింగ్ ఇచ్చామని, ఏపీలో 5 స్టార్ రేటింగ్ ఉన్నవి లేవని వెల్లడించారు. 40 శాతం 1, 2లో స్టార్‌లో ఉన్నాయని, అన్ని ప్రభుత్వ పాఠశాలలకు 3, 4 స్టార్ రేటింగ్ కు తేవాలన్నదే ప్రజాప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. పెండింగ్ వర్క్స్ పూర్తిచేయాల్సిన బాధ్యత తమపై ఉందని అన్నారు. ఎక్కడ తరగతి గదుల అవసరం ఉందో అక్కడ యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని నిర్ణయించామని అన్నారు. ఎస్ఎంసీ ఎకౌంట్ లో రూ.200 కోట్ల నిధులు ఉన్నాయని, బడ్జెట్ లో రూ.800 కోట్లు అదనంగా కేటాయించారని అన్నారు. ఈ రెండు కలిపి వచ్చే ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక మౌలిక సదుపాయాలకు రూ.వెయ్యి కోట్లు ఖర్చుచేసే అవకాశం ఉందని అన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒక పద్ధతి ప్రకారం 5 స్టార్ రేటింగ్ తెచ్చే బాధ్యత ప్రజాప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. 2014–19 నడుమ చేసిన పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపునకు చర్యలు చేపడతామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

అంతకుముందు ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ, గత ప్రభుత్వం పాఠశాలల విషయంలో అస్తవ్యస్థ విధానాలు అవలంభించిందని అన్నారు. నాడు– నేడు పేరుతో పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. వాటి కారణంగా నేటికి కూడా అనేక చోట్ల అసంపూర్తి నిర్మాణాలు, మరుగుదొడ్ల నిర్మాణం పూర్తికాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలలో నూతన విద్యావిధానానికి శ్రీకారం చుట్టి, పెద్దఎత్తున ఉపాధ్యాయ పోస్టుల నియామకం చేపట్టినట్లు తెలిపారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం  తెలుగు దినపత్రిక
బుధవారం18 ఫిబ్రవరి 2026

# ఐక్యంగా ఆదివాసి గిరిజన హక్కుల కోసం పోరాటం చేద్దాం

**: కేరళ ఇంచార్జ్ డా.వెంకటేష్ చౌహాన్**



**ప్రజావినికిడి, (హైదరాబాద్):**
దేశవ్యాప్తంగా ఆదివాసులు ఎదుర్కొంటున్న భూసమస్యలు, భూస్వాధీనం, అటవీ భూముల కోల్పోవడం, పునరావాస సమస్యలు అత్యంత ఆందోళనకరంగా ఉన్నాయనిఆదివాసి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు డా. విక్రాంత్ భూరియా పేర్కొన్నారు. అటవీ హక్కుల చట్టం పూర్తి స్థాయిలో అమలు కావాల్సిన అవసరం ఉందని, పూర్వీకుల భూములపై సంపూర్ణ హక్కులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని తెలిపారు.కేరళ రాష్ట్రంలోని కన్నూర్ జిల్లా అరలం ఫామ్, వలయంచల్ ప్రాంతంలో ఆదివాసి ఏక్త పరిషత్ & ఆదివాసి గోత్ర జనసభ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాల్లో ఆదివాసి నాయకులు, సామాజిక కార్యకర్తలు, రాజకీయ ప్రతినిధులు, మేధావులు, గ్రామస్థాయి సంఘటనా నాయకులు పాల్గొన్నారు.ఈ సెమినార్‌లో ముఖ్య అతిథిగా కేపీసీసీ అధ్యక్షులు సన్నీ జోసఫ్, ఆదివాసి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు డా. విక్రాంత్ భూరియా,ఇతర జాతీయ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆదివాసుల జీవనాధారం, సంస్కృతి, అస్తిత్వం భూమితో ముడిపడి ఉన్నందున భూసంరక్షణ ఉద్యమాన్ని జాతీయ స్థాయిలో బలోపేతం చేస్తామని అన్నారు.గ్రామ సభలకు అధికారం బలపరచడం ద్వారా స్వయంపాలనను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అనంతరం కేరళ ఆదివాసి ఇన్చార్జ్ డా.వెంకటేష్ చౌహాన్ మాట్లాడుతూ, ఆదివాసి హక్కులు,భూమి, జీవనాధారం, రాజ్యాంగ పరిరక్షణ కోసం కేరళలో బలమైన ఐక్య పోరాటాన్ని నిర్మిస్తామని తెలిపారు.గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర,జాతీయ స్థాయికి ఉద్యమాన్ని విస్తరించి న్యాయం సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు.గ్రామ స్థాయి గ్రామ సభల నుంచి రాష్ట్ర,జాతీయ విధాన వేదికల వరకు ఆదివాసి సమస్యలను తీసుకెళ్లాలని ఈ సెమినార్ పిలుపునిచ్చింది.ఈ వేదిక ఆదివాసి హక్కులు, రాజ్యాంగ పరిరక్షణలు, స్వయంపాలన, సమాజ అభివృద్ధి అంశాలపై చర్చించే ప్రజాస్వామ్య వేదికగా నిలిచింది. దేశంలోని ఆదివాసీల రాజ్యాంగ హక్కులు,అటవీ హక్కుల చట్టం 2006, పంచాయతీలు (షెడ్యూల్డ్ ఏరియాస్ విస్తరణ) చట్టం 1996 అమలు, భూసమస్యలు, ఉపాధి అవకాశాలు,విద్య, వైద్య సదుపాయాలు, ఆదివాసి సంస్కృతి పరిరక్షణ అంశాలపై విస్తృత చర్చలు జరిగాయి. గ్రామ సభల బలోపేతం, ఆదివాసి భూసంరక్షణ, రాజ్యాంగ నిబంధనల సమర్థ అమలు,ఆదివాసి యువత రాజకీయ సాధికారతపై నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏక్తా ఆదివాసి పరిషత్ నాయకులు, సామాజిక ఉద్యమకారులు రాజాజీ,శ్రీరామన్, అనీష్, మధ్యప్రదేశ్ జాతీయ కోఆర్డినేటర్ మొహేందర్ ఝూన్ తదితరులు పాల్గొన్నారు

# డి ఎస్ ఆర్ తపోవన దివ్యశక్తి క్షేత్ర ము
# దశమ వార్షికోత్సవము..







**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు తెలంగాణ రాష్ట్రంలో ప్రథమంగా డిఎస్ ఆర్ తపోవనం నందు వెలసిన స్వయంభు విఘ్నేశ్వర క్షేత్రము లో బ్రహ్మసూత్ర శివలింగంతో పాటుగా శ్రీకూర్మం స్వయంభు నాగదేవత స్వయంభు గజేంద్రుడు స్వయంభు పుష్కరిణి కలదు ఈ క్షేత్రమునందు మహాశివరాత్రి సందర్భంగా మూడు రోజులపాటు ఎంతో ఘనంగా స్వామివారికి కల్యాణోత్సవాలు హోమాలు వేద మహా ఆశీర్వాదము అన్న ప్రసాద వితరణ సంస్కృతిక కార్యక్రమాలతో పాటుగా లింగోద్భవకాలంలో స్వామివారికి రుద్రాభిషేకము మంగళ హారతి గంగా హారతి నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన అమృతం మనోహర్,శ్రీమతి నవీనరాణి హైదరాబాద్ వాస్తవ్యులు, హాజరు కావడం జరిగింది అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని అఖండ శంఖానాద బ్రహ్మ తన శంఖానాదంతో ఎంతో ఉత్సాహంగా తపోవనంలో శంఖం పూరించడం జరిగింది.వారిని డి.ఎస్.ఆర్ గురూజీ ఎంతో ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.డిఎస్ఆర్ తపోవన వ్యవస్థాపక అధ్యక్షులు గురూజీ శ్రీ ధ్యానమైన శ్రీరాములు వారి యొక్క కుటుంబ సభ్యులుయాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం ముగ్ధంపల్లి గ్రామంలో వెలసినటువంటి శ్రీ స్వయంభూ కార్యసిద్ధి విజయ సాయి గణపతి గజేంద్ర స్వామి క్షేత్రంఅఖండ శంఖానాధ బ్రహ్మ శంఖానాద సామ్రాట్ బిరుదాంకితులు గంటి నగేష్ శర్మ డి ఎస్ ఆర్ తపోవన దివ్యశక్తి క్షేత్రాన్ని సందర్శించి ఆ క్షేత్రాన్ని తన రాకతో పావనం చేయడం జరిగింది అని ఆ తపోవన క్షేత్రం యొక్క ఇన్చార్జి శ్రీమతి నవీనారాణి ఎంతో ఘనంగా కొన్నియా డారు.

# ఘనంగా కేసిఆర్ 72వ జన్మదిన వేడుకలు..

**కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్..**
**ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు బ్రెడ్ పంపిణీ..**






**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కెసిఆర్ 72వ జన్మదిన సందర్భంగా షాద్ నగర్ లోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్..ఎంతోమంది పోరాటాలు ప్రాణ త్యాగాలు చేసిన తెలంగాణ ఇవ్వడానికి ఆరోజు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకోలేదు కానీ కేసీఆర్ గాంధీ మార్గం అయినటువంటి అహింసను ఎంచుకొని తెలంగాణను సాధించారు అని చెప్పుకొచ్చారు. తెలంగాణలో సొంత పార్టీ పెట్టి ఎన్నో ఉద్యమాలు చేసి చావు నోట్లో తలపెట్టి వచ్చిన వ్యక్తి కేసీఆర్ ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర తెచ్చిన మహానుభావుడు కాబట్టి ఆయన జన్మదినాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామనిఆయన పరిపాలన మళ్లీ ప్రజలు కోరుకుంటున్నారని 2029 లో రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని కోరారు. కెసిఆర్ పైన ఎన్నో కుట్రలు చేసినా ఎంత అవమానపరిచిన ఎక్కడ తగ్గకుండా తెలంగాణ తెచ్చిన తెలంగాణ జాతిపిత అని అన్నారు. భారతదేశంలోని తెలంగాణకు ఒక గుర్తింపు తెచ్చిన వ్యక్తి కేసీఆర్. రాష్ట్ర సంక్షేమ అభివృద్ధి విషయంలో ఆయనకు సాటి లేదని అన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అంజయ్య యాదవ్ రోగులతో మాట్లాడుతున్నప్పుడు రోగులు చెప్పిన సమాధానం కేసీఆర్ ఉన్నప్పుడు బాగుండేదని ఇప్పుడు జరుగుతున్న పరిపాలనలో కేసీఆర్ కిట్టు రావడం లేదని ఆడబిడ్డ పుడితే 13 వేల రూపాయలు,మగ బిడ్డ పుడితే 12 వేల రూపాయలు వచ్చేవని మరొకసారి అంజయ్య యాదవ్ కు రోగులు గుర్తు చేశారు.ఏది ఏమైనా రాష్ట్రంలో కేసీఆర్ ఉన్నప్పుడే బాగుండదని రోగులు చెప్తుంటే అంజయ్య యాదవ్ సంతోషం వ్యక్తపరిచారు.

# 19న భూపతి “చంద్ర“ స్మారక కథానికల పోటీ పురస్కారాల ప్రధానోత్సవం

**ప్రజావినికిడి, (హైదరాబాద్):** భూపతి చంద్ర‘ స్మారక కథానికల పోటీ - 2026 పురస్కారాల ప్రదానోత్సవ సభ ఈ నెల 19వతేది గురువారం సాయంత్రం 5 గంటలకు డా. దేవులపల్లి రామానుజరావు కళా మందిరం, తెలంగాణ సారస్వత పరిషత్తు,తిలక్ రోడ్,ఆబిడ్స్, హైదరాబాదు లో నిర్వ హిస్తున్నామని అధ్యక్షులు ఎమ్.ఎల్. కాంతారావు తెలిపారు. ఈ పోటీలో ప్రథమ బహుమతిగా రూ.10 వేలు, ద్వితీయ బహుమతిగా రూ. 8 వేలు,తృతీయ బహుమతిగా రూ.6 వేలు నగదు అందజేయనున్నట్లు వెల్లడించారు. ప్రోత్సాహక బహుమతులుగా అయిదుగురు రచయితలకు ఒక్కొక్కరికి రూ.2 వేల చొప్పున నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొ సి.మృణాళిని కన్వీనర్ తెలుగు సలహామండలి, కేంద్ర సాహిత్య అకాడమీ,విశిష్ట అతిథిగా పూర్వ సంపాదకులు, ఆంధ్రజ్యోతి దినపత్రిక కె. శ్రీనివాస్,గౌరవ అతిథిగా ప్రముఖ రచయిత, సీనియర్ జర్నలిస్ట్, మహమ్మద్ ఖదీర్ , ఆత్మీయ అతిథిగా సినీ దర్శకులు, సాంస్కృతిక ప్రతినిధి బి. నర్సింగ రావు లు హాజరుకానున్నారని తెలిపారు.సభా నిర్వహణ సి ఎస్ రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తారని అన్నారు.

# షాద్ నగర్ నూతన మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ కు ఘనంగా సన్మానం



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ నూతన చైర్మన్ గా ఎన్నికైన అగ్గనూర్ బసవేశ్వర్ దంపతులను కిషన్ నగర్ వేద పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు సజ్జల కాశీనాథ్, ఉపాధ్యాయులు సంగయ్య స్వామి,నందిగామ వీరశైవ సమాజం సభ్యులు మోముల బస్వరాజు,మల్కాపురం చంద్రశేఖర్,మిర్యాయం.రవి,మెముల రాజేష్,ప్రదీప్ శర్మ తదితరులు ఘనంగా సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమంలో వేద పాఠశాల అధ్యాపకులు సంగయ్య స్వామి వేద విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు వేదమంత్రోచ్చరణాలతో అగ్గనూరు బసవేశ్వర్ దంపతులను ఆశీర్వదించారు.

# టీఎన్జీవోస్ ఉద్యోగ క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేసిన మంత్రి పొన్నం





**ప్రజావినికిడి,(నాంపల్లి):** గత సంవత్సరం డిసెంబర్ 2025లో టీఎన్జీవోస్ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో 12వ క్రీడా ఉత్సవాలు నిర్వహించారు.ఈ క్రీడా ఉత్సవంలో పాల్గొని విజయం సాధించిన ఉద్యోగ క్రీడాకారులకు టీఎన్జీవోస్ హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎం హుస్సేనీ (ముజీబ్), టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు విక్రమ్ కుమార్,కార్యదర్శి కురాడి శ్రీనివాస్ మంత్రి పొన్నం ప్రభాకర్ తో హైదరాబాద్ జిల్లా, సిటీ కార్యాలయంకు వెయ్యి గజాల స్థలం కేటాయించాలని కోరారు.మంత్రి సానుకూలంగా స్పందించి అతి త్వరలో హైదరాబాద్ జిల్లా, సిటీ యూనియన్ నూతన భవనం కోసం వెయ్యి గజాల స్థలం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్, కోశాధికారి సత్యనారాయణ గౌడ్,రాష్ట్ర ప్రచార కార్యదర్శి శైలజ, హైదరాబాద్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్ రాజ్ కుమార్,వైస్ ప్రెసిడెంట్ నరేష్, ఖలీద్,జాయింట్ సెక్రెటరీ గీత, ప్రచార కార్యదర్శి వైదిక శాస్త్ర, కార్యవర్గ సభ్యులు ముకీంఖురేషి,ఏవీ శ్రీధర్ వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసిఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజావినికిడి,(వాజేడు):ఫిబ్రవరి 18,**వాజేడు మండలం ధర్మవరం గ్రామం లో బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ 72,వ జన్మదిన వేడుకలను ధర్మవరం అయ్యవారిపేట యూత్ నాయకులు తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతథిగా బిఆర్ఎస్ పార్టీ వాజేడు మండల అధ్యక్షుడు పెనుమల్ల రామకృష్ణ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి కేసిఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాకార్యదర్శి సోమిడి నరసింహారావు మండల పార్టీ ఉపఅధ్యక్షుడు కొత్తగట్టు సాంబమూర్తి. యూత్ మండల ప్రధాకార్యదర్శి బొల్లే అధినారాయ. చింతూరు సర్పంచ్ తెల్లం సుమాంజలి ధర్మవరం పేరూరు చింతూరు ఉప సర్పంచ్ లు..బొల్లే సూర్యం,తాడురి, సంపత్, వడల్ల,సురేశ్,పార్టీ నాయకులు అల్లి సూరిబాబు,తెల్లం బుల్లేశ్వరారావు,బచ్చు సత్యనారాయణ, పాయం జానకిరామ్, మీనయ్య,కీసారి రాజు, సద్దనపు,చారి, బోల్లే,శేషు, చంద్రం,అంధ్ ధర్మవరం అయ్యవారిపేట యువతకులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ 18వ వార్డులో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** మున్సిపాలిటీ లో కొత్త పాలకులు వార్డుల వారీగా సరికొత్త వెలుగులకు రెండో రోజు నుంచే శ్రీకారం చుట్టారు.నిన్న ప్రమాణ స్వీకారం చేసిన మున్సిపాలిటీ చైర్మన్ అగ్గనూరు బస్వం,వైస్ చైర్మన్ అందెమోహన్ లు పట్టణంలోని 18వ వార్డులో కౌన్సిలర్ జమాల్ పూర్ సంతోష్ బాయి చందూలాల్ విజ్ఞప్తి మేరకు సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.అదేవిధంగా అక్కడ ముస్లింలు ప్రార్ధనలు జరుపుకునే నూర్ మజీద్ వద్ద చెత్తను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో,అదేవిధంగా మున్సిపాలిటీ నిధులను వినియోగించి అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి వార్డులోను చేపట్టేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్,మహమ్మద్ ఇబ్రహీం,సుధీర్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,గన్నోజు రాజలింగం,శివయ్య,మేడిపల్లి నరసింహ చారి,ప్రకాష్ చారి, జమాల్ పూర్ శివ,దుర్గేష్, మల్కాపురం రవి,శ్రావణ్,భీమ్ రెడ్డి,నవీన్ రెడ్డి కాలనీవాసులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాతిపిత కేసీఆర్ జన్మదిన వేడుకలు..

**ప్రజావినికిడి, (నాగోల్):**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ శిల్పి,ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక,తెలంగాణ కోసం అహర్నిశలు పోరాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ జాతిపిత కెసిఆర్ అని నాగోల్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి అన్నారు.మంగళవారం రోజు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా నాగోల్ చౌరస్తా వద్ద కేకు కట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులకు,పేదలకు,గిరిజనలకు,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన గొప్ప మహానేతగా ప్రజల గుండెల్లో చెదరని ముద్ర వేసుకున్నారన్నారు.పుట్టిన బిడ్డ నుండి వృద్ధాప్య దశ వరకు ప్రతి పేద బిడ్డను కడుపులో పెట్టుకొని కాపాడుకున్న కుటుంభ పెద్దన్న పాత్రను పోషించాడన్నారు.బీడు భూముల్లో సీరులు పండింపజేసేలా కాళేశ్వరం ప్రాజెక్టు కట్టించి కోటి ఎకరాలకు సాగునీరు అందించిన రైతుబిడ్డగా కీర్తించబడ్డారన్నారు.అధికారం పోయినా,కొందరు దొంగలు గులాబీ జెండాతో గెలిచి వెన్నుపోటు పొడిచి మోసం చేసి వెళ్లినా,అధికార పార్టీ నాయకులు ఎన్ని రకాలుగా వేధింపులకు గురిచేస్తూ,వ్యక్తిగతంగా దూషించినా తెలంగాణే ఆశగా,శ్వాసగా బతుకుతున్న రాష్ట్ర ప్రజల గుండె ధైర్యం,ఆయన అని



కొనియాడారు.మరోసారి కాబోయే ముఖ్యమంత్రి కేసిఆర్ కు దీర్ఘాయుష్షు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటుమన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ భారస నాయకులు అనంతుల రాజారెడ్డి,నాగోల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ చెరుకు సంగీత ప్రశాంత్ గౌడ్,సతీశ్ యాదవ్,చంద్రశేఖర్ ఆజాద్,పల్ల శిల్పరెడ్డి,చింతలపాటి రమేష్,రాజు, చిత్రాల జగదీష్,పోచంపల్లి రాజేందర్ రెడ్డి,సుధాకర్ చారి,కట్ట ఈశ్వరయ్య,డప్పువినోద్,శ్యాం సుందర్ రెడ్డి,నర్సింగ్,కాటేపాక రవి,శంకర్,శ్యామల యాదగిరి,యాదిలాల్, గుత్తా భాస్కర్ రెడ్డి,శ్రీకాంత్, సుధాకర్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# మీ ఆశీర్వాదంతోనే..
# మున్సిపల్ వైస్ చైర్మన్ పీఠం దక్కింది

**షాద్ నగర్ పట్టణ14 వ వార్డు ఓటర్ మహాశయులకు పాదాభివందనాలు**

**కష్టపడ్డ ప్రతివాడికి మంచి గుర్తింపు లభిస్తుంది..**

**ప్రజా సేవకే అంకితండ వైస్ చైర్మన్గా మరింత కష్టపడతానని హామీ..**

**మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్ వెల్లడి..**

**ప్రజావినికిడి,(షాద్నగర్):**
మున్సిపాలిటీ రాజకీయాల్లో యువ నాయకత్వానికి నిదర్శనంగా నిలిచిన 14వ వార్డు కౌన్సిలర్, షాద్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్ తన విజయాన్ని ప్రజలకు అంకితం చేశారు.మీ ఆశీర్వాదంతోనే నాకు ఈ వైస్ చైర్మన్ బాధ్యత దక్కింది అంటూ ఓటర్లకు కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 14వ వార్డు నుంచి పోటీ చేసిన ఆయనకు ప్రజలు విశేష



ఆదరణ చూపించారు. భారీగా 767 ఓట్ల మెజార్టీతో గెలిపించి, అనంతరం వైస్ చైర్మన్ పీఠం దక్కేలా చేసిన ఎమ్మెల్యే శంకరన్న కు,ఓటర్లందరికీ, పట్టణ ప్రజలకు పాదాభివందనాలు తెలియజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ,ఈ విజయం న ఒక్కనీది కాదు,ప్రతి కార్యకర్తది.నన్ను నమ్మి గెలిపించిన ప్రజల ఆశలు నెరవేర్చడమే నా ధ్యేయమన్నారు.యువత అధైర్య పడొద్దు..అండగా ఉంటా,కష్టపడితే తప్పకుండా గుర్తింపు వస్తుందని,విజయానికి ఓపిక,సహనం చాలా ముఖ్యం. పార్టీ కష్టపడిన ప్రతి ఒక్కరికీ అవకాశం ఇస్తుందని స్పష్టం చేశారు.పట్టణ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని,ముఖ్యంగా తాగునీరు,రహదారులు, పారిశుద్ధ్యం,మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తనకున్న ఏకైక ఏజెండా అని తెలిపారు.ప్రజలు నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను నెరవేర్చేందుకు మరింత కష్టపడతానని హామీ ఇచ్చారు.ప్రజా ఆశీస్సులతో పదవి దక్కింది..

# 3 వార్డు కౌన్సిలర్ నందరం అశోక్ గెలుపు..
## యువతకు కొత్త ఊపు..



**ప్రజావినికిడి,(షాద్నగర్):**మున్సిపల్ ఎన్నికల్లో 3వ వార్డు కౌన్సిలర్గా నందారం అశోక్ సాధించిన విజయం యువతలో కొత్త ఉత్తేజాన్ని నింపిందని,యువ నాయకత్వానికి నిదర్శనంగా నిలుస్తుందని యువ నేత మెండె కృష్ణ యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా నందిగామ మండలం నర్సప్పగూడ 8వ వార్డు సభ్యుడు కృష్ణ యాదవ్ అశోక్ను శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.మీ గెలుపు యువతకు ఆదర్శనీయం.సమాజంలో మార్పు తీసుకురావాలంటే యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొనాలి.అశోక్ విజయం అందుకు ఆదర్శమని ఆయన పేర్కొన్నారు.కౌన్సిలర్ నందారం అశోక్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రతి ఓటరికి కృతజ్ఞతలు తెలిపారు.వార్డు అభివృద్ధే నా లక్ష్యం..ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని,పారదర్శకంగా పనిచేస్తాను.యువత ఆశలకు తగ్గట్టుగా సేవ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెండె మహేష్, అష్రఫ్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# జైశ్రీరామ్ సేవా సమితి అధ్యక్షులు ఠాకూర్ ఉపేందర్ సింగ్ చౌహాన్ ఆధ్వర్యంలో అమావాస్య అన్నదాన కార్యక్రమం





**ప్రజావినికిడి,(కొత్తపేట):ఫిబ్రవరి17,**
జైశ్రీరామ్ సేవా సమితి అధ్యక్షులు ఠాకూర్ ఉపేందర్ సింగ్ చౌహాన్ ఆధ్వర్యంలో కొత్తపేటలోని మోహన్ నగర్ లో మంగళవారం నాడు అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాజా మాజీ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్,భాను ప్రకాష్,భరత్, కాటా విజయ పాల్గొని అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు ఠాకూర్ ఉపేందర్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ,గత మూడు సంవత్సరాల నుండి ఇక్కడ అమావాస్య సందర్భంగా అన్నదానం నిర్వహిస్తున్నామని అన్నారు. అమావాస్య రోజు అన్నదానం చేస్తే ఎంతో మంచిదని, పుణ్యమని ఈ విధంగా పెద్దల మాటలను ఆచరించి ఈ అమావాస్య రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నానని అన్నారు. దాదాపుగా ఈ అన్నదాన కార్యక్రమంలో 500 మందికి పైగా పాల్గొన్నట్లు తెలిపారు. ఇదే విధంగా ప్రతి అమావాస్య రోజు అన్నదాన కార్యక్రమం చేస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు.విచ్చేసిన ముఖ్య అతిథులకు ధన్యవాదాలు తెలిపారు.

# ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మర్యాదపూర్వకంగా కలిశారు.షాద్ నగర్ చైర్మన్,వైస్ చైర్మన్ తో పాటు కౌన్సిలర్లు అత్యధిక మెజార్టీతో గెలిపించి రేవంత్ రెడ్డి కి కానుకగా ఇస్తామన్న మాట మేరకు రేవంత్ రెడ్డితో కలసి పలు అంశాలను చర్చించారు.

# హర్యానా నిట్లో తెలంగాణ విద్యార్థి మృతి
## ఉరేసుకుని మృతి చెందినట్లు అనుమానం

న్యూఢిల్లీ,**ఫిబ్రవరి 17ప్రజావినికిడి,** హర్యానాలోని కురుక్షేత్రలో ఉన్న నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో తెలంగాణకు చెందిన ఓ విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మహేశ్వరం మండలం రంగారెడ్డి జిల్లాకు చెందిన అంగోత్ శివ (19) నిట్ కురుక్షేత్రలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. సోమవారం మధ్యాహ్నం హాస్టల్ గదికి వెళ్లిన శివ.. భోజనానికి రాకపోవడంతో తోటి విద్యార్థులు గదికి వెళ్లి చూశారు. ఈ క్రమంలో, శివ.. సీలింగ్ ఫ్యాన్కు ఉరి వేసుకుని ఉన్నట్లు



సమాచారం. కళాశాల యాజమాన్యం దీనిని ఆత్మహత్యగా అనుమానిస్తోంది. విద్యార్థి మృతదేహాన్ని నిట్ సివిల్ హాస్పిటల్కు తరలించారు. అయితే, శివ మృతిపై కుటుంబ సభ్యులు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నిట్ కురుక్షేత్ర క్యాంపస్ ముందు కుటుంబ సభ్యులు పడిగాపులు కాస్తున్నారు. కనీసం ఆస్పత్రి లోపలికి కూడా సిబ్బంది అనుమతించని పరిస్థితి. తమ కుమారుడి మృతిపట్ల కాలేజీ యాజమాన్యం సరిగా స్పందించకపోవడంపై శివ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థి మృతిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# తోట మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** ఫిబ్రవరి, 17,తెలంగాణ సాధకుడు,మాజీ ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ జన్మదిన సందర్భంగా చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు అధ్యక్షులు తోట మహేష్ యాదవ్,ఆధ్వర్యంలో బాబు కాంప్లెక్స్ దగ్గర కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శివ ప్రకాష్, విశ్వప్రేమ్,లక్ష్మీ నారాయణ, అంజయ్య, సుధాకర్,సంతోష్ యాదవ్,చిన్నారి, పవన్,జలంధర్, నరేష్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఫంతేపూర్ మైసమ్మ, దేవసూర్ వీరభద్ర స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ బాపు, భారత రాష్ట్ర సమితి



(బీఆర్ఎస్)పార్టీ అధినేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకొని పంతేపూర్ మైసమ్మ దేవాలయం అదేవిదంగా కర్ణాటక రాష్ట్రంలోని దేవసూర్ వీరభద్ర స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కేసీఆర్ శతాయుష్షుతో, ఆయురారోగ్యాలతో రాష్ట్ర ప్రజలకు మరింత కాలం సేవలందించాలని వారు ప్రార్థించారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో కేసీఆర్ పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆరోగ్యం, దీర్ఘాయుష్షు కోసం ప్రత్యేక,అర్చనలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ 22వ వార్డు నూతన కౌన్సిలర్ అలాగే బీఆర్ఎస్ నాయకుడు నడికూడ రఘునాథ్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చిపిరి రవి యాదవ్,నడికూడ అశోక్ యాదవ్,కుమ్మరి శ్రీనివాసులు (ఆర్ఎంపీ వైద్యులు),హోటల్ వ్యాపారవేత్త నాగరాజు,నడికూడ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పార్వతి పరమేశ్వర కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న కేశంపేట మండల మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
శ్రీ మహాలింగేశ్వర స్వామి దివ్య ఆశీస్సులు, కరుణాకటాక్షాలు మనందరిపై ఎల్లప్పుడూ ఉండాలని,ఆ జగన్మాత దేవదేవుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో వెలుగొందాలని కేశంపేట్ మండల మాజీ జడ్పిటిసి శ్రీమతి తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి ఆకాంక్షించారు. కేశంపేట్ మండలం కాకునూర్ గ్రామంలోని శ్రీ మహాలింగేశ్వర స్వామి వారి గుడి సన్నిధిలో జరిగిన శ్రీ పార్వతీ పరమేశ్వర కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కేశంపేట జడ్పిటిసి శ్రీమతి తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి దంపతులు కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని పూర్తిగా వీక్షించి ఆ దేవదేవుని ఆశీర్వచనాలు పొందారు.కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న పత్రికలకూ అక్రెడిటేషన్లు ఇవ్వాలి..

## మంత్రి పొంగులేటిని కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు.



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
ఫిబ్రవరి 17:కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ కలిగిన చిన్న,మధ్య తరహా పత్రికలకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య రాష్ట్ర సమాచార, పౌరసంబధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. మంగళవారం రోజు ఆయన పలువురు ఫెడరేషన్ నాయకులు సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.
మామిడి సోమయ్య మంత్రితో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత స్వరాష్ట్రంలో గత పదేండ్లు చిన్న, మధ్య తరహా పత్రికల అణచివేత కొనసాగిందని,ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వంలో న్యాయం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మీడియా సంస్థలకు ఈ సారి 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ, కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు,చానళ్ళకు మాత్రమే ఇస్తున్నారని, ఎంపానల్ కాని ఆర్ఎన్ఐ,
పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ తో నడుస్తున్న అమిగతా పత్రికలకు ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు.గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఇవ్వడం లేదని, ఎంపానల్మెంట్ అనేది కేవలం ప్రభుత్వ అడ్వర్టయిజ్మెంట్లకే అని ఆయన మంత్రికి వివరించారు.
ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయాలని,అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని మామిడి సోమయ్య మంత్రికి విజ్ఞప్తి చేశారు. ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, హెల్త్‌కార్డులు,
భీమా సౌకర్యం కల్పించాలన్నారు. మంత్రిని కలిసిన వారిలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్, నాయకులు హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి.రవికుమార్,కో- కన్వీనర్లు శ్రీనివాస్ గౌడ్,బ్రహ్మం, సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్వాయి జానయ్య,హరి ప్రసాద్ తదితరులున్నారు.ఖ

## 20న గచ్చిబౌలి స్టేడియంలో సీఎం కప్-2026

### కార్యక్రమానికి సీఎం రేవంత్‌కు ఆహ్వానం



హైదరాబాద్,,,**ఫిబ్రవరి 17ప్రజావినికిడి,** ఫిబ్రవరి 20న గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభంకానున్న సీఎం కప్-2026 కార్యక్రమానికి హాజరుకావాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డిని రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివాసేనరెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఓఆ సోనిబాలాదేవి లు ఆహ్వానించారు. ౹ ÷లంగాణలోని పల్లె నుంచి పట్నం వరకు విద్యార్థులు, యువతీ,యువకుల్లో దాగి క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. మొత్తం 44 రకాల క్రీడలను సీఎం కప్‌లో భాగంగా పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కీడలల్లో పాల్గొనడం వల్ల పోటీతత్వంతో శారీరక దృఢత్వం మెరుగుపడుతుందని మంత్రి వాకిటి శ్రీహరి అభిప్రాయపడ్డారు. సీఎం కప్‌ను పాఠశాల విద్యనుంచి యూనివర్శిటీ స్థాయి విద్యార్థుల వరకు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరి కోరారు.

# సమాచార భవన్ భవన్ వద్ద

# జర్నలిస్టుల ఆందోళన.

## చిన్న పత్రికలపై ఈ సర్కారుకు ఎందుకు ఇంత చులకన..?

## ఇంకా వినతి పత్ర లకే అంకితమా..?



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
ఫిబ్రవరి 17:కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ,పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ కలిగిన చిన్న,మధ్య తరహా పత్రికలకు అక్రెడిటేషన్లు ఇవ్వకుండా, ఎంప్యానల్‌మెంట్ చేయకుండా వివక్ష చూపుతున్న ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మంగళవారం ఆయా పత్రికల జర్నలిస్టులు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ కార్యాలయం(సమాచార భవన్) ఎదుట ఆందోళన చేపట్టారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) ఇచ్చిన "ఛలో సమాచార భవన్" పిలుపు మేరకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన చిన్న, మధ్య తరహా పత్రికల నిర్వహకులు, పాత్రికేయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ర్యాలీగా వెళ్లిన జర్నలిస్టులు దాదాపు రెండు గంటల పాటు కార్యాలయం ప్రవేశ ద్వారం ఎదుట బైఠాయించి ధర్నా చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత స్వరాష్ట్రంలో చిన్న, మధ్య తరహా పత్రికల అణచివేత కొనసాగుతుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ సారి 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ, కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు,చానళ్ళకు మాత్రమే ఇస్తూ మిగతా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు.గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఆ పద్దతిని తుంగలో తొక్కి పత్రికలకు ఎంప్యానల్ ముసుగు తొడిగి, నిబంధనల పేరుతో చిన్న,మధ్య తరహా పత్రికలను పాతాళానికి తొక్కారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. తెలంగాణ స్వరాష్ట్రంలోనే చిన్న మధ్య తరహా పత్రికలకు,వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ తొలి ప్రభుత్వం జర్నలిస్టులకు చేసిన అన్యాయంపై ఆనాడు గొంతెత్తిన ఈనాటి పాలకులు అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా...అనేక పత్రికలను ఎంపానల్మెంట్ చేయకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారనని ఆయన ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టులందరికీ సరైన న్యాయం చేస్తామని నమ్మబలికిన పాలకులు మీడియా అక్రిడిటేషన్ ల విషయంలోనే వివక్ష చూపుతూ చిన్న మధ్య తరహా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయకుండా రెండేళ్లుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కనీసం అక్రెడిటేషన్లు ఇవ్వకుండా అణిచివేస్తున్నారని ధ్వజమెత్తారు. మరోవైపు ఎంప్యానల్ లిస్టులో ఉన్న చాలా పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించి జర్నలిస్టులను ఆందోళనకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సందర్భాన్ని బట్టి దరఖాస్తు చేసుకుంటే అడ్వర్టయిజ్మెంట్ తో పాటు అక్రెడిటేషన్ ఇచ్చే వారని,ప్రస్తుతం అడ్వర్టయిజ్మెంట్ల సంగతి దేవుడెరుగు గానీ..కనీసం అక్రెడిటేషన్ కార్డు ఇవ్వకపోవడం దుర్మార్గమని అన్నారు.ప్రభుత్వ వివక్ష కారణంగా స్వరాష్ట్రంలో చిన్న పత్రికల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని, దీని వల్ల ఎంతో మంది సీనియర్ జర్నలిస్టులకు పత్రికల నిర్వహణ భారమవుతుందని అన్నారు.దీనికి తోడు మూలిగే నక్కమీద తాటికాయపడ్డట్టు ఎంప్యానల్‌లో ఉన్న పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించడం చాలా భాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ఆర్ఎన్ఐ,పీఆర్జీఐరిజిస్ట్రేషన్ కలిగి ఉన్న ప్రతి పత్రికకు అక్రిడిటేషన్ కార్డులు గతంలో మాదిరిగా ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆయా పత్రికలకు ఎంప్యానల్‌తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వర్టయిజ్మెంట్ ఇవ్వాలని, ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు.



జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, హెల్త్‌కార్డులు,భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు తన్నీరు శ్రీనివాస్, కె.పాండురంగారావు, పద్మనాభరావు, యర్రమిల్లి రామారావు,హైదరాబాద్ జిల్లా నాయకులు వి.రవికుమార్, శ్రీనివాస్ గౌడ్, బ్రహ్మం,సంతోష్, మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశం, గడ్డమీది అశోక్,నాయకులు డప్పు రామస్వామి, శంకర్‌శివకుమార్, సంజీవ్ కుమార్, మంజులారెడ్డి, సౌభాగ్యవతి, సుష్మిత, శివపార్వతి, సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్వాయి జానయ్య,హరి ప్రసాద్,వరంగల్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జక్కుల విజయ్ కుమార్, స్వామిదాస్, నిజామాబాద్ జిల్లా నేతలు కుంచెం శ్రీనివాస్,పానుగంటి శ్రీనివాస్,యార్వ నరేష్,మహాదేవ్ ప్రసాద్ రాజు, నల్గొండ జిల్లా నాయకులు వెలుతురు యాదయ్య, జీడిమట్ల రవీందర్, నాగయ్య, పరమేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఐ అండ్ పీఆర్ జాయింట్ డైరెక్టర్ జగన్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు.

# వన్యప్రాణులను కాపాడుకుందాం!

**ఫిబ్రవరి 17ప్రజావినికిడి,**
ఇటీవల పెద్దపులుల జనావాసాల్లోకి వచ్చి హడలెత్తించాయి. అడపాదడపా చిరుతలు వస్తూనే ఉన్నాయి. అక్కడక్కడా ఎలుగుబంట్లు దాడి చేస్తున్నాయి. కొన్ని జిల్లాల్లో అడవిపందులు, జింకలు పంటలపై దాడులు చేస్తున్నాయి. ఏనుగులు కూడా పంటలను ధ్వంసం చేస్తున్నాయి. ఇకపోతే కోతుల దాడికి హద్దే లేకుండా పోయింది. ఇలా ఇవన్నీ జనావాసాల్లో ఎందుకు వస్తున్నాయో జనాలు ఆలోచించడంలేదు. ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ఇవన్నీ ఇలా జనావాసాల మీద పడడానికి కారణం మనమే. అడవులను, కొండలను ధ్వంసం చేసిన పాపానికి భయాన్ని అనుభవిస్తున్నాం. ఇప్పటికీ ఈ విధ్వంసం ఆగడం లేదు. ఆపాలన్న ఆలోచన రావడం లేదు. మనమే ప్రకృతిని ఇలా విధ్వంసం చేస్తూ పోతే ఇకముందు తరాలు ఇంతకు మించి దారుణాలు ఎదదుర్కోక తప్పదు. వానరాలు ఊళ్లమీద పడి విధ్వంసం సృష్టిస్తున్నాయి. ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా సంచరించే పులులు, చిరుతలు, ఏనుగులు, ఎలుగుబంట్లు వంటి వన్యమృగాలు ఇవాళ మన గడప వరకూ వచ్చేస్తున్నాయి. వన్య ప్రాణులు అడవి దాటి, జనారణ్యంలోకి రావడానికి ప్రధాన కారణం? మనం అడవిగా భావిస్తున్న ప్రాంతంలో అవి జీవించలేకపోవడం. వాటికి కావాల్సిన ఆహారం, నీరు సమృద్ధిగా వుంటే, అవి బిక్కుబిక్కుమంటూ రోడ్ల మీదకు రావు. మనిషిలోని నాగరిక లాభాపేక్ష వృక్ష, జంతు, పక్షి జాతుల క్షీణతకు దారితీస్తోంది. పర్యావరణ పరిరక్షణలో అడవుల పాత్ర కీలకం. కానీ, భారతదేశంలో జనాభా విస్ఫోటనం వల్ల వ్యవసాయాభివృద్ధి, పారిశ్రామికీకరణ, నగరీకరణ, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, జలవిద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం, రోడ్లు, రైలు మార్గాల అభివృద్ధి వంటి కార్యకలాపాలతో అడవుల విస్తీర్ణం క్రమంగా తగ్గుతోంది. ఫలితంగా పర్యావరణ సమతుల్యత లోపిస్తోంది. వన్య మృగాలను చూసినప్పుడు, వాటిని హింసించకుండా అధికారులకు తెలియజేసే ప్రయత్నాలు రావాలి. గ్రామాల్లో చైతన్య కార్యక్రమాలు నడపాలి. సంబంధిత ప్రభుత్వ శాఖలు సరైన సమయంలో సరైన చర్యలు తీసుకోవడం, ప్రజలు ఆత్మరక్షణ చేసుకుంటూనే, హింసకు దూరంగా ఉండి అధికారులకు సమాచారం అందించడం అత్యవసరం. కేరళలో 'వన్యమృగ బీటర్లు' వంటి స్వచ్ఛంద సంఘాలు వన్య మృగాలను పట్టి, అడవుల్లో విడిచిపెడతారు. అలాగే, సోలార్ ఫెన్సింగ్, బయోఫెన్సింగ్ వాడుతారు. వన్యప్రాణులను మన 'అతిథులు'గా చూడాలి. వాటిని తిరిగి అడవిలోకి పంపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో అడవుల పునరుద్ధరణకు పూనుకోవాలి. చిన్నా, పెద్ద తేడా లేకుండా పర్యావరణం పట్ల అవగాహన కలిగించాలి. మనిషిని, వన్యమృగాన్ని రక్షించే ఏకైక మార్గం?అడవులను, పర్యావరణాన్ని కాపాడుకోవడం అన్న సంగతి గుర్తించాలి. అడవులను నరికివేయడం,ఖనిజాల వెలికితీత పేరుతో కొండలను ధ్వంసం చేయడం వల్ల



జరుగుతున్న దుష్పరిణామం ఇది. సహజవనరులను దోచుకోవడానికి అటవీ భూములను కట్టబెట్టడం, అభివృద్ధి పేరుతో ప్రకృతి సిద్ధమైన సహజ ఆవాసాలను, టూరిజం పేరుతో కొండలు, గుట్టలను ఛిద్రం చేయడం వంటి దుశ్చర్యల ఫలితమే ఈ ఫలితం అని గుర్తించాలి. ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకల్లోని అటవీ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి సంఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. ఇది కేవలం వన్యమృగాల దూకుడు మాత్రమే కాదు, మనిషి దుందుడుకు చర్యలకు ప్రతిస్పందన కూడా! అ వన్యప్రాణుల వలసకు మూల కారణం మానవాభివృద్ధి తెచ్చిన దురాశ. దేశంలో 1951లో 40.4 శాతం అటవీప్రాంతం ఉండగా, ఇప్పుడది 21.7 శాతానికి తగ్గినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఫాస్ట్ ట్రాక్ ప్రాజెక్టులు, మైనింగ్, రోడ్లు, రియల్ ఎస్టేట్‌లు సహజ అడవులను మింగేస్తున్నాయి. దాదాపు 70 శాతం మంది భారతీయులు అడవులకు సమీపంలోనే నివసిస్తున్నారు.

మనిషి- వన్యప్రాణుల సంఘర్షణ వల్ల ప్రతి సంవత్సరం 500 మందికి పైగా మరణిస్తున్నారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఇది వందలాది వన్యమగాల మరణాలకూ కారణమౌతోంది. 'భూమి మనందరి ఆస్తి కాదు'. కానీ మనం అడవులను సొంత 'ఆస్తి'గా భావిస్తూ విధ్వంసానికి పాల్పడుతుండటం వల్లే ప్రకృతి తిరుగుబాటు చేస్తోంది. ఇటీవల తెలంగాణ,తూర్పుగోదావరి జిల్లా ప్రజలకు కొన్ని రోజుల పాటు కంటిమీద కునుకు లేకుండా చేసిందో పెద్దపులి. ఎట్టకేలకు అటవీశాఖ సిబ్బంది దానికి మత్తు ఇంక్షన్ ఇచ్చి పట్టుకున్నారు. తెలంగాణలోని జనగామ, సిద్ధిపేట జిల్లాల పరిధిలోనూ పెద్దపులి సంచారం కలకలం రేపింది. ఇళ్లలోకి, పంట పొలాల్లోకి పులి తదితర జంతుజాలం వచ్చేస్తున్నాయి. ఏనుగులు సైతం పంట పొలాల్లోకి వచ్చి ధ్వంసం చేస్తున్న ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. నెమళ్లు వంటి అరుదైన పక్షులకూ భద్రత లేకుండాపోయింది. ఇది సహజ పర్యావరణ వ్యవస్థలను భంగపరచడంతో పాటు, జీవవైవిధ్యాన్ని నిర్వీర్యం చేస్తోంది. ఒక చెట్టు పడిపోతే పది చెట్లను నాటడం అలవాటు చేయాలి. ఇప్పుడు దేశానికి కావాల్సింది అటవీ సంరక్షణ, ప్రకృతి విధ్వంసం ఆపడం. అడవుల నరికివేతను అరికట్టాలన్న దృఢనిర్ణయం, మానవుల నుంచి రక్షణ కల్పించడం అన్నది ఉద్యమంగా సాగాలి. ప్రకృతి మనకు ఇచ్చిన బహుమతి అడవి. మనం దాన్ని కాపాడుకోవడం ద్వారా మనలను మనం రక్షించుకోవాలి. ప్రకృతిపై మనిషికి అధికారం లేదు. బాధ్యత మాత్రమే వుంది అన్న విషయాన్ని గుర్తించాలి. అప్పుడే వన్యప్రాణులకు రక్షణ ఉంటుంది.

# భారత్‌లో డ్రోన్ల విప్లవం..

**భారత్‌లో 38,500 దాటిన రిజిస్టర్డ్ డ్రోన్ల సంఖ్య**
**39,890కి చేరిన డీజీసీఏ సర్టిఫైడ్ రిమోట్ పైలట్లు**
**'స్వామిత్వ' పథకం కింద 3.28 లక్షల గ్రామాల్లో డ్రోన్ సర్వేలు పూర్తి**
**'నమో డ్రోన్ దీదీ' కింద మహిళా సంఘాలకు 500కు పైగా డ్రోన్ల పంపిణీ**
**వివిధ రంగాల్లో విస్తృతంగా పెరుగుతున్న డ్రోన్ల వినియోగం**



**ఫిబ్రవరి 17ప్రజావినికిడి,**
భారతదేశంలో డ్రోన్ రంగం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. దేశవ్యాప్తంగా రిజిస్టర్ అయిన డ్రోన్ల సంఖ్య 38,500 మార్కును దాటింది. అదే సమయంలో, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) నుంచి ధృవీకరణ పొందిన రిమోట్ పైలట్ల సంఖ్య 39,890కి చేరినట్లు మంగళవారం విడుదలైన అధికారిక గణాంకాలు స్పష్టం చేశాయి.

దేశంలో డ్రోన్ల వినియోగం పెరగడానికి తయారీదారులు, సాఫ్ట్‌వేర్ డెవలపర్లు, సర్వీస్ ప్రొవైడర్లు, శిక్షణా సంస్థలతో కూడిన ఒక సమగ్ర వ్యవస్థ అభివృద్ధి చెందడమే కారణమని ప్రభుత్వ ప్రకటన పేర్కొంది. డ్రోన్ల ఆపరేటింగ్, నిర్వహణ కోసం నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించేందుకు 240కి పైగా శిక్షణా సంస్థలు కూడా ఏర్పాటయ్యాయి. ప్రభుత్వ ప్రగతిశీల విధానాలు, ఆర్థిక ప్రోత్సాహకాలతో ఈ రంగం కేవలం పైలట్ ప్రాజెక్టుల నుంచి ప్రధాన స్రవంతిలోకి మారింది. వ్యవసాయం, భూమి సర్వేలు, మౌలిక సదుపాయాల పర్యవేక్షణ, విపత్తుల అంచనా, ప్రభుత్వ సేవల వంటి కీలక రంగాల్లో ఇప్పుడు డ్రోన్లు అంతర్భాగంగా మారాయి. ముఖ్యంగా, 'స్వామిత్వ' పథకం కింద దేశంలోని 3.28 లక్షల గ్రామాల్లో డ్రోన్ల ద్వారా సర్వే పూర్తి చేశారు. దీని ద్వారా 31 రాష్ట్రాల్లోని 1.82 లక్షల గ్రామాలకు సంబంధించి 2.76 కోట్ల ఆస్తి కార్డులను సిద్ధం చేశారు.

మహిళా సాధికారతకు కూడా డ్రోన్ టెక్నాలజీ ఊతమిస్తోంది. 'నమో డ్రోన్ దీదీ' కార్యక్రమం కింద 500కు పైగా డ్రోన్లతో సహా, మొత్తం 1,094 డ్రోన్లను మహిళా స్వయం సహాయక సంఘాలకు (ఎస్‌హెచ్‌జీ) పంపిణీ చేశారు. భవిష్యత్తులో దేశీయ తయారీ, పైలట్లకు నైపుణ్యాభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రభుత్వ మద్దతుతో మానవ రహిత వైమానిక వ్యవస్థల రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా అవతరించడానికి సిద్ధంగా ఉందని అధికారిక ప్రకటన వివరించింది.

# మేకలపై చిరుత దాడి

అనంతపురం**ఫిబ్రవరి 17ప్రజావినికిడి,**
గుడిబండ మండలంలోని చిగతుర్పి గ్రామంలో లింగప్పకు చెందిన రెండు మేకలు చిరుతదాడిలో మృతిచెందాయి. బాధితుడు లింగప్ప ఇంటివద్ద కట్టేసిన మేకలపై ఆదివారం రాత్రి చిరుత దాడి చేసి చంపింది. దీంతో రూ.20వేలు నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. ఫారెస్ట్ అధికారులు గ్రామానికి చేరుకుని మేకల కళేబరాలను పరిశీలించారు. అనంతరం పశువైద్యాధికారులతో పోస్ట్‌మార్టం నిర్వహించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు



న్యూఢిల్లీ,**ఫిబ్రవరి 17ప్రజావినికిడి,**
వివాహాది శుభకార్యాల సీజన్ మొదలైన వేళ బంగారం ధరలు స్వల్పంగా దిగొస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో చోటుచేసుకున్న పరిణామాల ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు వరుసగా రెండో రోజు కూడా తగ్గుముఖం పట్టాయి. మంగళవారం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల మేలిమి బంగారం 10 గ్రాముల ధరపై ఏకంగా రూ.1,530 తగ్గి రూ.1,54,910 వద్ద కొనసాగుతోంది. గడచిన రెండు రోజుల్లో రూ.2,840 మేర ధర తగ్గడం విశేషం. ఇక అభరణాల తయారీలో వినియోగించే 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధరపై రూ.1,400 తగ్గి రూ.1,42,000కు చేరింది. బంగారంతో పాటే వెండి ధర కూడా భారీగా పతనమై కేజీ ధర రూ.2,65,000 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు 5 వేల డాలర్ల మార్కు నుంచి 4,930 డాలర్ల స్థాయికి పడిపోవడంతో దేశీయంగా కూడా ధరలు దిగొచ్చాయి. దానికి తోడు డాలర్ విలువలో మార్పులు కూడా బులియన్ మార్కెట్‌పై ప్రభావం చూపాయి.

# దేవుడు మళ్లీ బతికిస్తాడని.. శవంతో నాలుగు రోజులు ఇంట్లోనే జాగారం!



**కూకట్‌పల్లిఫిబ్రవరి 17ప్రజావినికిడి,**
హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో ఓ విషాదకరమైన ఘటన వెలుగు చూసింది. దేవుడు మళ్లీ బతికిస్తాడనే బలమైన నమ్మకంతో, చనిపోయిన కుమార్తె మృతదేహంతో ఓ కుటుంబం నాలుగు రోజుల పాటు ఇంట్లోనే ప్రార్థనలు చేసింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఈ విషయం బయటపడింది.వివరాల్లోకి వెళితే.. కైకలూరుకు చెందిన శమంతకమణి తన ముగ్గురు పిల్లలు జయరాం, శైలజ, సునీతలతో కలిసి కూకట్‌పల్లి వివేకానంద నగర్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో అద్దెకు ఉంటున్నారు. ఆమె పిల్లలు ముగ్గురికీ వివాహం కాలేదు. ఇటీవల కుమార్తె శైలజ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా, చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. అయితే, శైలజ మరణాన్ని ఆ కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోయారు. ప్రార్థనలు చేస్తే దేవుడు ఆమెను మళ్లీ బతికిస్తాడని నమ్మారు. మృతదేహాన్ని ఇంటికి తీసుకొచ్చి, లోపలి నుంచి తాళం వేసుకుని ప్రార్థనలు చేయడం ప్రారంభించారు. రెండు రోజులు గడిచాక ఆదివారం సాయంత్రం ఆ ఇంటి నుంచి తీవ్ర దుర్వాసన రావడంతో అనుమానం వచ్చిన చుట్టుపక్కల వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, తలుపులు తెరిపించి చూడగా విషయం తెలిసింది. కుటుంబ సభ్యులకు పలు విధాలుగా నచ్చజెప్పి, వారి మానసిక పరిస్థితిని అర్థం చేసుకుని కౌన్సిలింగ్ ఇచ్చారు. చివరకు వారు ఒప్పుకోవడంతో, మృతదేహాన్ని అంబులెన్స్‌లో వారి స్వగ్రామమైన కైకలూరుకు తరలించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# 'ఐబొమ్మ' రవికి బెయిల్ మంజూరు...

**షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసిన నాంపల్లి కోర్టు**
**పాస్‌పోర్ట్ స్వాధీనం చేయాలని, దేశం విడవొద్దని ఆదేశం**
**ఇంటర్నెట్ వినియోగించాలంటే పోలీసుల అనుమతి తప్పనిసరి**
**గతంలో రవి బెయిల్ పిటిషన్లను తిరస్కరించిన కోర్టులు**




హైదరాబాద్**ఫిబ్రవరి 17ప్రజావినికిడి,**
సినిమా పైరసీ కేసులో సంచలనం సృష్టించిన 'ఐబొమ్మ' వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమంది రవికి ఎట్టకేలకు ఊరట లభించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న అతనికి హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టు మంగళవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. గత ఏడాది నవంబర్‌లో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు రవిని అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

దక్షిణ భారత సినిమాలు, ఓటీటీ కంటెంట్‌ను అక్రమంగా అప్‌లోడ్ చేస్తూ సినీ పరిశ్రమకు వేల కోట్ల రూపాయల నష్టం కలిగించాడనే ఆరోపణలతో రవిపై ఐదు కేసులు నమోదయ్యాయి. ఈ కేసులో అరెస్టయిన నాటి నుంచి రవి జైల్లోనే ఉన్నాడు. గతంలో అతని బెయిల్ పిటిషన్లను నాంపల్లి కోర్టు, హైకోర్టు తిరస్కరించాయి. తాజాగా మరోసారి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం, కఠిన షరతులతో బెయిల్‌కు అంగీకరించింది.

**కోర్టు విధించిన షరతులు:**పాస్‌పోర్ట్‌ను కోర్టుకు సరెండర్ చేయాలి. ప్రతిరోజూ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) పోలీసుల ముందు హాజరు కావాలి. కోర్టు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లరాదు. ఇంటర్నెట్ వినియోగించాలంటే పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి.ఈ నిబంధనలకు కట్టుబడి ఉండాలన్న ఆదేశాలతో రవి జైలు నుంచి బయటకు వచ్చేందుకు మార్గం సుగమమైంది. ఐబొమ్మ సైట్ వల్ల కొత్త సినిమాలు విడుదలైన గంటల్లోనే పైరసీకి గురవుతుండటంతో చిత్ర పరిశ్రమ తీవ్రంగా నష్టపోయింది. ఈ నేపథ్యంలో రవికి బెయిల్ లభించడం కేసులో కీలక పరిణామంగా మారింది.

# గంజాయితో మహాశివుడికి అపచారం

**దుండుగుల దుందుడుకు చర్యలపై సిపి ఆగ్రహం**
**తక్షణ చర్యలకు సజ్జన్నార్ ఆదేశం**





హైదరాబాద్,**ఫిబ్రవరి 17ప్రజావినికిడి,**
శివరాత్రి పర్వదినం వేళ గంజాయి బ్యాచ్ రెచ్చిపోయింది. దేవాలయం వద్ద శివునికి గంజాయిని ప్రసాదంగా సమర్పించబోయారు కొందరు ప్రబుద్ధులు. అంతేకాదు.. దీనిని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఆ వీడియో కాస్తా వైరల్‌గా మారింది. దీనిని చూసిన నెటిజన్లు.. సదరు వ్యక్తుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విషయాన్ని నేరుగా హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌కి దృష్టికి తీసుకెళ్లారు. ఈ వ్యవహారంపై సీరియస్‌గా స్పందించిన సీపీ సజ్జనార్.. వీడియోలోని వ్యక్తులపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసు సిబ్బందిని ఆదేశించారు. సీపీ ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు.. సదరు గంజాయి బ్యాచ్‌ను పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసుల కథనం ప్రకారం.. హైదరాబాద్‌లోని శంషాబాద్ ధర్మగిరి దేవాలయం వద్ద మహా శివునికి గంజాయిని ప్రసాదంగా పెడుతున్నామంటూ కొందరు యువకులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దేవుడికి అందరూ కొబ్బరికాయ కొడితే.. తాము ప్రత్యేకంగా గంజాయి పెడుతున్నామంటూ వీడియోలో వివరించారు. దీనిని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. ఈ వీడియో వైరల్ కావడంతో నెటిజన్లు.. నగర సీపీ సజ్జనార్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాలతో వీడియోను పరిశీలించి.. సదరు యువకులు బడంగ్‌పేట్‌కు చెందిన చరణ్‌తోపాటు అతడి స్నేహితులుగా పోలీసులు గుర్తించారు. వారిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ తరహా రీల్స్ పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని యువకులను నగర సీపీ వీసీ సజ్జనార్ హెచ్చరించారు.

# వరల్డ్ కప్ నుంచి ఆస్ట్రేలియా అవుట్!




## వర్షం కారణంగా రద్దైన జింబాబ్వే-ఐర్లాండ్ మ్యాచ్

## సూపర్ 8కి అర్హత సాధించిన జింబాబ్వే

టీ0 ప్రపంచ కప్ 2026లో ఆస్ట్రేలియాకు వర్షం పెద్ద దెబ్బ కొట్టింది. కంటిన్యూగా వర్షం పడుతున్నందున జింబాబ్వే-ఐర్లాండ్ మ్యాచ్ టాస్ లేకుండానే రద్దయింది. దీంతో జింబాబ్వేకు రెండు పాయింట్స్ లభించాయి. ఈ పాయింట్లతో ఆ జట్టు సూపర్ 8కి అర్హత సాధించింది. ఫలితంగా ఆస్ట్రేలియా ప్రపంచ కప్ 2026 నుంచి లీగ్ దశలోనే అవుట్ అయ్యింది. ౨20 ప్రపంచ కప్ 2009 తర్వాత ఆస్ట్రేలియా జట్టు లీగ్ దశలోనే టోర్నమెంట్ నుంచి వెళ్లిపోవడం ఇదే మొదటిసారి. జింబాబ్వే-ఐర్లాండ్ మ్యాచ్‌ను కీలకమైందిగా ఆస్ట్రేలియా భావించింది. కానీ వర్షం వారి ఆశలను అంచనాలు తలకిందులు చేసింది. పల్లెకెలె అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయ్యింది. తెల్లవారుజాము నుంచి పల్లెకెలెలో కంటిన్యూగా వర్షం పడుతోంది. మ్యాచ్ సమయంలో కూడా కుండపోత వాన పడుతూ ఉంది. రెండున్నర గంటల పాటు వేచి ఉన్నా సరే పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదు. దీంతో మ్యాచ్ రద్దు చేయాల్సి వచ్చింది. ఐర్లాండ్‌తో మ్యాచ్ జరిగి జింబాబ్వే ఓడిపోయి ఉంటే, ఆస్ట్రేలియా సెమీఫైనల్‌కు చేరుకునే ఆశలు సజీవంగా ఉండేవి. ఈరోజు ఐర్లాండ్ విజయంపై కంగారూలు ఆశలు పెట్టుకున్నారు. అయితే, వర్షం వారి ఆశలను పూర్తిగా దెబ్బతీసింది. ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు జింబాబ్వే అద్భుతంగా రాణించింది. సికందర్ రజా నేతృత్వంలోని జట్టు ఆస్ట్రేలియాను ఓడించి షాక్ ఇచ్చింది. దీంతో ప్రపంచ కప్‌లో అతిపెద్ద ఓటమిని ఆసిస్ ఎదుర్కొంది. జింబాబ్వే చేతిలో ఓడిపోయిన తర్వాత, సోమవారం కంగారూలు శ్రీలంక చేతిలో కూడా ఓడిపోయారు. ఇప్పుడు, ఆస్ట్రేలియా టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది. జింబాబ్వే టీ20 ప్రపంచ కప్‌లో సూపర్ 8 దశకు చేరుకోవడం ఇదే తొలిసారి. 2024లో ప్రపంచ కప్ ఫార్మాట్ మార్చిన తర్వాత, జింబాబ్వే గ్రూప్ దశను దాటడం ఇదే తొలిసారి. అయితే, టీ20 ప్రపంచ కప్‌లో జింబాబ్వే గ్రూప్ దశను దాటి ముందుకు సాగడం ఇది రెండోసారి మాత్రమే. 2022లో వారు చివరి 12 స్థానాలకు చేరుకున్నారు, కానీ ఫార్మాట్ మార్పు తర్వాత వారికి ఇదే తొలి సూపర్ 8. ఇప్పటివరకు జరిగిన మూడు మ్యాచ్‌ల్లో ఆస్ట్రేలియా ఒకే ఒక్క విజయం సాధించింది. జింబాబ్వే తమ రెండు మ్యాచ్‌ల్లోనూ గెలిచింది. ఐర్లాండ్ జింబాబ్వేపై ఏదో ఒక విధంగా గెలవాలని ఆస్ట్రేలియా ఆశించింది. ఆస్ట్రేలియా సూపర్ 8 ఆశలను సజీవంగా ఉంచుతుంది భావించింది. అయితే, మ్యాచ్ డ్రాగా ముగియడంతో, జింబాబ్వే మొత్తం పాయింట్లు ఐదుకి చేరుకున్నాయి. ఆస్ట్రేలియా నాలుగు పాయింట్లతో మిగిలిపోయింది. ఫలితంగా, ప్రపంచ కప్2026లో ఆస్ట్రేలియా గ్రూప్ దశలోనే ఇంటిబాటపట్టింది. గతంలో, 2009 ప్రపంచ కప్‌లో ఆస్ట్రేలియా గ్రూప్ దశ దాటి ముందుకు సాగలేకపోయింది. జింబాబ్వే తొలిసారిగా ప్రపంచ కప్‌లో సూపర్ 8 దశకు చేరుకుంది. గతంలో, జింబాబ్వే ప్రపంచ కప్ 2022 లో సూపర్ 12 దశకు చేరుకుంది.




# స్మృతి మంధానకు మరో అవార్డు

టీమ్ఇండియా మహిళా స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన ప్రతిష్టాత్మక అవార్డును దక్కించుకున్నారు. 2025 ఏడాదికి గానూ ప్రతిష్టాత్మక బీబీసీ 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డును స్మృతి సొంతం చేసుకున్నారు. గతేడాది (2025) టీమ్ఇండియా ఐసీసీ వరల్డ్ కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించడంతో పాటు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)ను రెండోసారి ఒమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ఛాంపియన్‌గా నిలబెట్టినందుకు ఆమెకు ఈ అవార్డు దక్కింది. 2025లో జరిగిన ఐసీసీ ఒమెన్ వరల్డ్‌కప్‌లో టీమ్ఇండియాకు స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా వ్యవహరించారు. ఈ టోర్నీలో 434 పరుగులు సాధించి భారత్ విశ్వవిజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించారు. అలాగే డబ్ల్యూపీఎల్ ఫ్రాంచైజీ అయిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు కెప్టెన్‌గా వ్యవహరించారు. ఈ క్రమంలో ఆర్సీబీ జట్టుకు వరుసగా రెండోసారి డబ్ల్యూపీఎల్ ట్రోఫీని అందించారు. దీంతో తన నాయకత్వ పటిమను మరోసారి నిరూపించుకున్నారు. అయితే తీవ్రమైన పోటీని ఎదుర్కొని 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డును స్మృతి మంధాన దక్కించుకున్నారు. టీమ్ఇండియా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, చెస్ సంచలనం దివ్యా దేశ్‌ముఖ్, షూటర్ సురుచి సింగ్, అథ్లెట్ జ్యోతి యర్రాజీ ఈ అవార్డు కోసం పోటీపడ్డారు. అయితే ఆఖరికి 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' ఆవార్డు స్మృతి మంధానాకే వరించింది. అయితే తనకు వచ్చిన అవార్డుపై మహిళా క్రికెటర్ స్మృతి మంధాన స్పందించింది. తనకు 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' ఆవార్డు ఇచ్చినందుకు బీబీసీకి ధన్యవాదాలు తెలిపింది. 2025 మహిళా క్రికెట్‌కు చాలా ప్రత్యేకమైన సంవత్సరమని పేర్కొంది. ముఖ్యంగా వరల్డ్ కప్ గెలవడంలో తన వంతు సహకారం అందించినందుకు చాలా సంతోషంగా ఉందని స్పష్టం చేసింది. బీబీసీ 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డుల విజేతలను ప్రకటించింది. టెన్నిస్ లెజెండ్ లియాండర్ పేస్, పారాలిపింక్ స్టార్ దీపా మాలిక్, లాంగ్ జంప్ ఐకాన్ అంజు బాబీ జార్జ్‌లతో కూడిన గ్రాండ్ జ్యూరీ ఈ అవార్డు విజేతలను ఎంపిక చేసింది. చెస్ గ్రాండ్ మాస్టర్ దివ్యా దేశ్‌ముఖ్ 2025 సంవత్సరానికి గానూ బీబీసీ 'ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్' అవార్డును దక్కించుకున్నారు.



# టీ20 ప్రపంచ కప్ చరిత్రలో ఫాస్టెస్ట్ సెంచరీలు

టీ20 ప్రపంచ కప్ 2026లో తొలి సెంచరీ శ్రీలంక ఓపెనర్ పాతుమ్ నిస్సాంక చేశాడు. ఆస్ట్రేలియాతో సోమవారం రాత్రి జరిగిన మ్యాచ్ లో నిస్సాంక కేవలం 52 బంతుల్లోనే 100 పరుగులు చేసి తన జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు. ఈ బలమైన ఇన్నింగ్స్ లో 10 ఫోర్లు, 5 సిక్సర్లు ఉన్నాయి. ఈ ఇన్నింగ్స్ వల్ల శ్రీలంక 18 ఓవర్లలోనే 182 పరుగుల భారీ లక్ష్యాన్ని సాధించింది. నిస్సాంక ఇన్నింగ్స్ టీ20 ప్రపంచ కప్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీలలో ఒకటిగా నిలిచింది. ఇంతకు ముందు కూడా టీ20 ప్రపంచ కప్‌లో చాలా మంది బ్యాట్స్ మెన్ తుఫాను ఇన్నింగ్స్ ఆడుతూ సెంచరీలు సాధించి తమ జట్లకు విజయాలు అందించారు. అత్యంత వేగంగా సెంచరీ సాధించిన రికార్డు వెస్టిండీస్ బ్యాట్స్ మన్ క్రిస్ గేల్ పేరిట ఉంది. అతనడు 2016 లో ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఇంగ్లాండ్ తో జరిగిన మ్యాచ్ లో కేవలం 47 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. గేల్ ఆ మ్యాచ్ లో 48 బంతుల్లో 100 పరుగులు చేశాడు. ఇందులో 5 ఫోర్లు, 11 సిక్సర్లు ఉన్నాయి. 2007లో జరిగిన మొదటి క్రిస్ గేల్ దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్ లో 50 బంతుల్లో సెంచరీ చేశాడు. గేల్ ఆ మ్యాచ్ లో 117 పరుగులు చేసి ౨20 ప్రపంచ కప్ చరిత్రలో తొలి సెంచరీ సాధించిన బ్యాట్స్ మన్‌గా నిలిచాడు. న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ బ్రెండన్ మెక్కల్లమ్ 2012లో జరిగిన ౨20 ప్రపంచ కప్ లో బంగ్లాదేశ్ తో జరిగిన మ్యాచులో 51 బంతుల్లో సెంచరీ సాధించాడు.

# చేతికి కట్టు కట్టుకొని షమీ 8 వికెట్లు!



టీమిండియా సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ పట్టు వీడటం లేదు. టీమిండియా మేనేజ్‌మెంట్ పట్టించుకోకున్నా.. గాయాలు వేధిస్తున్నా.. బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్స్ నుంచి తొలగించినా ఈ బెంగాల్ పేసర్ వెనుకడుగు వేయడం లేదు. మెరుగైన ప్రదర్శన కనబరుస్తూ సెలెక్టర్లు, టీమిండియా మేనేజ్‌మెంట్‌కు ప్రశ్నలు సంధిస్తున్నాడు. తనలో ఇంకా ఆదే సత్తా ఉందని ఆటతోనే బదులిస్తున్నాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే టోర్నీ రంజీ ట్రోఫీ 2025-26లో భాగంగా జమ్మూ కశ్మీర్‌తో జరుగుతున్న సెమీఫైనల్లో బెంగాల్ తరఫున బరిలోకి దిగిన షమీ.. 8 వికెట్లతో సత్తా చాటాడు. చేతికి గాయమైనా.. కట్టు కట్టుకొని మరి ఈ మ్యాచ్ బరిలోకి దిగాడు. కోల్‌కతాలోని కల్యాణి క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో షమీ కెరీర్ బెస్ట్ ప్రదర్శన కనబర్చాడు. 22.1 ఓవర్లు బౌలింగ్ చేసిన 35 ఏళ్ల షమీ 90 పరుగులు మాత్రమే ఇచ్చి 8 వికెట్లు తీసాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఒకే ఇన్నింగ్స్‌లో షమీ 8 వికెట్లు తీయడం ఇదే తొలిసారి. ఇప్పటి వరకు 97 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన షమీకి 7/79 అత్యుత్తమ రికార్డ్. 2012-13 రంజీ ట్రోఫీలో ఈ ఫీట్ సాధించాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 7 ప్లస్ వికెట్లు తీయడం కూడా ఇదే రెండో సారి. మహమ్మద్ షమీ అద్భుత ప్రదర్శనతో ఈ మ్యాచ్‌లో బెంగాల్ తొలి ఇన్నింగ్స్‌లో 26 పరుగుల ఆధిక్యాన్ని అందుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బెంగాల్ 328 పరుగులకు ఆలౌటైంది. అనంతరం జమ్మూ కశ్మీర్ 302 పరుగులకు కుప్పకూలింది. షమీ ఒక్కడే 8 వికెట్లు తీయగా.. ముఖేష్ కుమార్ 2 వికెట్లు పడగొట్టాడు. అయితే బెంగాల్ రెండో ఇన్నింగ్స్‌లో అనూహ్యంగా 99 పరుగులకే ఆలౌటైంది. దాంతో జమ్మూ కశ్మీర్ ముందు 126 పరుగుల స్వల్ప లక్ష్యం నమోదైంది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి జమ్మూ కశ్మీర్ 43/2తో నిలిచింది. ఆఖరి రోజు ఆటలో షమీ చెలరేగితేనే బెంగాల్ గెలవనుంది. దేశవాళీ క్రికెట్‌లో మూడు ఫార్మాట్లలో బెంగాల్ తరఫున బరిలోకి దిగిన షమీ.. ఈ సీజన్‌లో 21 మ్యాచ్‌ల్లో 67 వికెట్లు తీసాడు.

# సీఈఓ, మెంటార్, భాగస్వామిగా గంభీర్‌కు ఆఫర్

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు ఐపీఎల్ ఫ్రాంచైజీ రాజస్థాన్ రాయల్స్ నుంచి అనూహ్యమైన ఆఫర్ వచ్చినట్లు సమాచారం. ఒక నివేదిక ప్రకారం.. రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం గంభీర్‌ను తమ జట్టుకు సీఈఓగా, మెంటార్‌గా, అలాగే భాగస్వామిగా నియమించుకోవాలని యోచిస్తోంది. ప్రస్తుతం భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న గంభీర్, ఈ ఆఫర్ పట్ల సానుకూలంగా స్పందించే అవకాశం చాలా తక్కువ. 2008 ఐపీఎల్ ఛాంపియన్ అయిన రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యంలో త్వరలో కీలక మార్పులు జరగనుండగా, కొత్తగా చేరబోయే వాటాదారుల్లో ఒకరు గంభీర్‌కు ఫ్రాంచైజీలో 2 నుంచి 3 శాతం ఈక్విటీ వాటా ఇవ్వడానికి ముందుకొచ్చారు. కోల్‌కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్ల విజయాల్లో గంభీర్ పోషించిన కీలక పాత్రే ఈ భారీ ఆఫర్‌కు కారణమని తెలుస్తోంది. అయితే నిబంధనల రీత్యా ఇది సాధ్యపడకపోవచ్చు. గతంలో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు కెప్టెన్‌గా రెండు సార్లు టైటిల్ అందించిన గంభీర్, మెంటార్‌గానూ మరో టైటిల్ గెలుచుకోవడంలో ప్రధాన భూమిక పోషించారు. లక్నో సూపర్ జెయింట్స్ తరఫున రెండు సీజన్ల పాటు మెంటార్‌గా పనిచేసి, ఆ జట్టును ప్లేఆఫ్స్ వరకు తీసుకెళ్లారు. ఐపీఎల్‌లో ఆయనకు ఉన్న అపార అనుభవం, విజయాల రికార్డును దృష్టిలో ఉంచుకుని రాజస్థాన్ రాయల్స్ కొత్త యాజమాన్యం ఈ ప్రతిపాదన తెచ్చింది. వాటాతో పాటు అత్యున్నత పదవులు కట్టబెట్టేందుకు వారు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. అయితే, గంభీర్ ఈ ఆఫర్‌ను స్వీకరించడానికి బీసీసీఐ నిబంధనలు అడ్డంకిగా మారాయి. లోధా కమిటీ సిఫార్సుల ఆధారంగా సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు ప్రకారం, భారత జాతీయ జట్టుతో ఒప్పందంలో ఉన్న ఏ వ్యక్తి కూడా ఐపీఎల్ ఫ్రాంచైజీలో పదవులు చేపట్టకూడదు. ఇది 'కాన్ఫ్లిక్ట్ ఆఫ్ ఇంట్రెస్ట్' (పరస్పర విరుద్ధ ప్రయోజనాలు) పరిధిలోకి వస్తుంది. ఒకవేళ గంభీర్ రాజస్థాన్ రాయల్స్ ఆఫర్‌కు అంగీకరిస్తే, తప్పనిసరిగా భారత ప్రధాన కోచ్ పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. అయితే, గంభీర్ ఈ ఆఫర్‌ను స్వీకరించడానికి బీసీసీఐ నిబంధనలు అడ్డంకిగా మారాయి. లోధా కమిటీ సిఫార్సుల ఆధారంగా సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు ప్రకారం, భారత జాతీయ జట్టుతో ఒప్పందంలో ఉన్న ఏ వ్యక్తి కూడా ఐపీఎల్ ఫ్రాంచైజీలో పదవులు చేపట్టకూడదు. ఇది 'కాన్ఫ్లిక్ట్ ఆఫ్ ఇంట్రెస్ట్' (పరస్పర విరుద్ధ ప్రయోజనాలు) పరిధిలోకి వస్తుంది. ఒకవేళ గంభీర్ రాజస్థాన్ రాయల్స్ ఆఫర్‌కు అంగీకరిస్తే, తప్పనిసరిగా భారత ప్రధాన కోచ్ పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది.



# ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యం విషమం..



పాకిస్థాన్ మాజీ ప్రధాని, క్రికెట్ లెజెండ్ ఇమ్రాన్ ఖాన్ కోసం యావత్ క్రికెట్ ప్రపంచం కదిలి వచ్చింది. జైలులో ఉన్న ఆయనకు సరైన వైద్య చికిత్స అందించాలని కోరుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ దిగ్గజాలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు క్రికెట్ దిగ్గజాలంతా కలిసి ఓ ఉమ్మడి లేఖను విడుదల చేశారు. ముఖ్యంగా జైలులో ఉన్న ఇమ్రాన్ ఖాన్ చూపు కోల్పోయారనే వార్తలు క్రికెట్ ప్రపంచాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇమ్రాన్ ఖాన్‌కు సరైన వైద్య చికిత్స అందచేయాలని విజ్ఞప్తి చేసిన దిగ్గజ క్రికెటర్లలో భారత దిగ్గజాలు సునీల్ గవాస్కర్, కపిల్ దేవ్ కూడా ఉన్నారు. పాకిస్థాన్‌తో సరిహద్దు సమస్యలు ఉన్నప్పటికీ, ఇరు దేశాల మధ్య రాజకీయ ఉద్రిక్తతలు కొనసాగుతున్నా.. దిగ్గజ క్రికెటర్లు క్రీడా స్ఫూర్తి కనబర్చారు. 1983 ప్రపంచకప్ విజేత కపిల్ దేవ్, లెజెండరీ ఓపెనర్ గవాస్కర్ ఇద్దరూ ఇమ్రాన్ ఖాన్ హక్కులను కాపాడాలని పాకిస్థాన్ ప్రభుత్వాన్ని కోరారు. ఫిబ్రవరి 17న విడుదల చేసిన ఈ అధికారిక లేఖలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న మాజీ కెప్టెన్లు సంతకాలు చేశారు. ఇమ్రాన్ ఖాన్ చూపు దెబ్బతింటున్న నేపథ్యంలో.. 'ఆయన కోరుకున్న నిపుణులైన వైద్యులతో తక్షణమే మెరుగైన చికిత్స అందించాలి.

# కెనడా ఓపెనర్ యువరాజ్ సమ్రా అరుదైన రికార్డ్

భారత సంతతికి చెందిన కెనడా ఓపెనర్ యువరాజ్ సమ్రా అరుదైన రికార్డ్ సృష్టించాడు. టీ20 ప్రపంచకప్ చరిత్రలో సెంచరీ సాధించిన అతి పిన్న వయస్కుడిగా ఘనత సాధించాడు. చెన్నైలోని చిదంబరం స్టేడియం వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ రికార్డు సాధించాడు. కేవలం 58 బంతుల్లోనే యువరాజ్ సెంచరీ నమోదు చేశాడు. ఫలితంగా 19 సంవత్సరాల 141 రోజులు వయసులోనే టీ20 వరల్డ్ కప్‌లో సెంచరీ చేసిన బ్యాటర్‌గా సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఇప్పటి వరకు ఈ రికార్డ్ పాకిస్థాన్ బ్యాటర్ అహ్మద్ షెహజాద్ పేరిట ఉండేది. అతడు 22 సంవత్సరాల 127 రోజుల వయసులో టీ20 వరల్డ్‌కప్‌లో శతకం బాదాడు. యువరాజ్ సమ్రా 2006లో కెనడాలోని బ్రాంప్టన్‌లో జన్మించాడు. అతడి తండ్రి బల్జిత్ సింగ్ సమ్రా కొన్నేళ్ల క్రితం భారత్ నుంచి వెళ్లి కెనడాలో స్థిరపడ్డారు. అయితే, బల్జిత్‌కు క్రికెట్ అంటే ఇష్టం. కొన్ని స్థానిక లీగ్ గేమ్స్‌లో కూడా ఆడాడు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# మలయాళంలో తొలి అడుగు


## సినిమాల్లోకి ఖుష్బూ కూతురు..



ఒకప్పటి స్టార్ హీరోయిన్, బీజేపీ నేత ఖుష్బూ సుందర్ కుమార్తె అవంతిక సుందర్ వెండితెర అరంగేట్రానికి సిద్ధమయ్యారు. ఆమె మలయాళ చిత్ర పరిశ్రమ ద్వారా హీరోయిన్‌గా పరిచయం కాబోతున్నారు. ఆమె నటిస్తున్న తొలి చిత్రానికి 'ఆరంభం' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ఇటీవలే త్రిశూర్‌లోని చావక్కాడ్‌లో ఈ సినిమా పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, సుమారు 35 ఏళ్ల క్రితం 1991లో ఖుష్బూ సైతం మోహన్ లాల్ సరసన 'అంకుల్ బన్' అనే మలయాళ చిత్రంతోనే ఆ పరిశ్రమలో అడుగుపెట్టారు. ఇప్పుడు ఆమె కూతురు అవంతిక కూడా తల్లి బాటలోనే నడవడం విశేషం. ఈ కొత్త చిత్రంలో అవంతిక 'ఆరతి' అనే పాత్రలో కనిపించనున్నారు.సుజేష్ అన్నీ ఈపెన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని స్టూడియో బెల్లారూహ్ పతాకంపై నిర్మిస్తున్నారు. ఇందులో ఇంద్రన్స్, విజయరాఘవన్, అల్తాఫ్ సలీం, కళాభవన్ షాజోన్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాను మలయాళంతో పాటు తమిళంలోనూ విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు.గోపీ సుందర్ సంగీతం, అజయ్ విన్సెంట్ ఛాయాగ్రహణం అందిస్తుండగా, రాజు సుందరం కొరియోగ్రఫీ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ కున్నంకుళం, చావక్కాడ్ పరిసర ప్రాంతాల్లో వేగంగా జరుగుతోంది.

# ఢిల్లీ హైకోర్టులో ఇళయరాజాకు ఎదురుదెబ్బ



ప్రముఖ సినీ సంగీత దర్శకుడు ఇళయరాజా స్వరాలు దశాబ్దాలుగా సినీ ప్రపంచాన్ని, అభిమానులను ఉర్రూతలూగిస్తున్నాయి. ఆయన సొంత పాటలపై హక్కుల కోసం జరుగుతున్న చట్టపరమైన పోరు ఇప్పుడు కీలక మలుపు తీసుకుంది. ఢిల్లీ హైకోర్టు తాజాగా ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు ఇళయరాజాకు ప్రతికూలంగా మారాయి.1976 నుంచి 2001 మధ్య కాలంలో ఇళయరాజా సంగీతం అందించిన 134 సినిమాల ఆడియో హక్కులు ప్రముఖ ఆడియో సంస్థ 'సరిగమ'కే చెందుతాయని కోర్టు స్పష్టం చేసింది. నాటి చిత్ర నిర్మాతలు ఈ హక్కులను శాశ్వతంగా సరిగమకు అమ్మేశారని, కాపీరైట్ చట్టం ప్రకారం ఇళయరాజాకు యాజమాన్య హక్కులు లేవని జస్టిస్ తుషార్ రావు గెడేలా తీర్పు ఇచ్చారు.ఈ వివాదం 'ఎప్ ఇనియా పొన్ నిలవే' వంటి ఆల్‌టైమ్ హిట్ సాంగ్‌తో మొదలైంది. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లకు ఇళయరాజా అనుమతులు ఇవ్వగా సరిగమ సవాల్ చేసింది. "నిర్మాత వద్ద వేతనం తీసుకుని కంపోజ్ చేసిన పాటలపై హక్కులు నిర్మాతకే చెందుతాయి. ఈ క్రమంలో ఆ హక్కులు సరిగమకు బదిలీ అయ్యాయి" అని కోర్టు స్పష్టం చేసింది. అయితే, ఈ తీర్పుపై అప్పీల్ చేసే అవకాశాన్ని ఇళయరాజాకు కోర్టు కల్పించింది.

# ఆరోగ్య సమస్యల వల్ల సినిమాలకు దూరమయ్యా

రంగుల ప్రపంచంలో బతికే చాలా మంది సినీ సెలబ్రిటీల జీవితాలు అందరూ అనుకున్నంత కలర్ ఫుల్ గా ఏమీ ఉండవు. చాలా మంది సెలబ్రిటీల జీవితాల్లో ఏదో ఒక వెలితి, విషాదం, అసంతృప్తి ఉంటాయి. చాలా మంది వీటిని బయటపెట్టుకోవడానికి ఇష్టపడరు. కొందరు మాత్రం తమ అనుభవాలను ధైర్యంగా పంచుకుంటారు. అలాంటి వారిలో రేఖ వేదవ్యాస్ ఒకరు. 2001లో విడుదలైన 'ఆనందం' సినిమాతో రేఖ ఒక ఊపు ఊపింది. తన క్యూట్ లుక్, నటనతో ఆమె ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ సినిమా విజయంతో ఆమెకు వరుసగా అవకాశాలు వచ్చాయి. తెలుగుతో పాటు, కన్నడ, తమిళ భాషల్లో కూడా నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. కొన్నేళ్ల తర్వాత ఆమెకు వరుసగా పరాజయాలు ఎదురు కావడంతో ఆమె క్రమంగా కనుమరుగు అయింది. 2012 తర్వాత ఆమె టాలీవుడ్ లో కనిపించలేదు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ... తన జీవితంలో దాగి ఉన్న కష్టాలు, ఆరోగ్య సమస్యలు, పెళ్లి ఆలోచనలు... ఇవన్నీ చాలా ఓపెన్‌గా, భావోద్వేగంగా పంచుకుంది.

గత కొన్నేళ్లుగా శారీరకంగానూ, మానసికంగానూ చాలా కుంగిపోయానని, ఆరోగ్య సమస్యల వల్లే సినిమాలకు దూరమయ్యానని రేఖ ఆవేదన వ్యక్తం చేసింది. పెళ్లి విషయంలో మొదట్లో ఆసక్తి లేకపోయినా... తర్వాత మనసు మారి పెళ్లి చేసుకోవాలనుకున్నానని చెప్పింది. కానీ తన ఆరోగ్య పరిస్థితిని చూసి ఎవరూ ముందుకు రాకపోవడం బాధ కలిగించిందని భావోద్వేగంగా తెలిపింది. "తొందరపడి పెళ్లి చేసుకుని విడాకుల వరకు వెళ్లే బంధాల కంటే... ఆలస్యమైనా మంచి సంబంధం రావాలని ఆశిస్తున్నాను" అని చెప్పింది. ఇండస్ట్రీ ఇప్పుడు పూర్తిగా మారిపోయిందని... ఎన్నో కష్టాలు ఎదుర్కొని ఈ స్థాయికి చేరుకున్నానంటే అది దేవుడి దయేనని వ్యాఖ్యానించింది.



# చిన్న సినిమాకు అదిరిపోయే కలెక్షన్లు



టాలీవుడ్‌లో కంటెంట్ ఆధారిత ప్రేమ కథలకు ప్రేక్షకుల ఆదరణ ఎప్పుడూ ప్రత్యేకంగానే ఉంటుంది. ఆ జాబితాలో తాజాగా చేరిన చిత్రం కపుల్ ఫ్రెండ్లీ. సంతోష్ శోభన్, మానస వారణాసి జంటగా నటించిన ఈ హార్ట్ టచింగ్ లవ్ స్టోరీ బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లతో దూసుకెళ్తోంది. రిలీజైన మొదటి మూడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 5.42 కోట్ల గ్రాస్ కలెక్షన్లు సాధించడం ద్వారా ఈ సినిమా తన సత్తాను చాటుకుంది. ఒక చిన్న సినిమాకు రూ.5.42 కోట్ల గ్రాస్ అంటే చిన్న విషయమేమీ కాదు. ఈ మూవీలో సెన్సిటివ్ లవ్ స్టోరీని ఆధునిక సంబంధాల నేపథ్యంలో చూపించిన విధానం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది. యూత్‌తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్‌ను కూడా థియేటర్లకు రప్పించడంలో కపుల్ ఫ్రెండ్లీ విజయవంతమైంది. ముఖ్యంగా ఎమోషనల్ సీన్స్, నేచరల్ యాక్టింగ్, మ్యూజిక్..ఇవన్నీ సినిమాకు బలంగా నిలవగా, ఈ మూవీకి ఇండస్ట్రీలోకి పలువురు ప్రముఖులు సైతం ప్రశంసలు కురిపించడం విశేషం.పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ లాంటి సెలబ్రిటీలు కపుల్ ఫ్రెండ్ టీమ్‌ను అభినందించడం ఈ మూవీకి మరింత బజ్ ను తీసుకొచ్చింది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ తెలుగు, తమిళ భాషల్లో నిర్మించగా, అజయ్ కుమార్ రాజు కో ప్రొడ్యూసర్ గా వ్యవహరించారు.

# సౌత్ నుంచి వచ్చానని తక్కువగా చూశారు

సౌత్ సినీ ఇండస్ట్రీలో పేరు ప్రతిష్టలు సంపాదించిన తర్వాత బాలీవుడ్ లోకి వెళ్లి అక్కడ కూడా సత్తా చాటాలని చాలా మంది నటీనటులు అనుకుంటూ ఉంటారు. కానీ ఒక ఇండస్ట్రీ నుంచి మరో ఇండస్ట్రీకి వెళ్లినప్పుడు ఎవరికైనా అక్కడి పరిస్థితులు, పని చేసే విధానం, వాతావరణం ఎప్పుడూ సులభంగా అనుకూలించవు. ఈ నేపథ్యంలోనే సౌత్ నుంచి నార్త్ కు వెళ్లిన వాళ్లు పలు ఇబ్బందులు పడుతుంటారు. బాలీవుడ్ లో ఎదుర్కొన్న పరిస్థితుల గురించి ఇప్పటికే పలువురు కామెంట్స్ చేయగా, తాజాగా రెజీనా కసాండ్రా హిందీ చిత్ర పరిశ్రమలో తనకు ఎదురైన అనుభవాల గురించి మాట్లాడి చర్చల్లో నిలిచారు. దశాబ్దానికి పైగా తెలుగు, తమిళ సినిమాల్లో నటించిన రెజీనా, 2019లో ఏక్ లడకీ కో దేఖా తో ఐసా లగా అనే సినిమాతో హిందీ చిత్రసీమలోకి అడుగుపెట్టారు. బాలీవుడ్ లో తన ప్రయాణం తాను ఊహించినంత సులభంగా సాగలేదని, హిందీ భాషపై తాను పూర్తి పట్టు కలిగి ఉన్నా, మాట్లాడటంతో పాటూ హిందీ రాయగలిగినా, వేరే సినిమాల్లో ఇతర హీరోయిన్లలాగా తాను డబ్బింగ్ ఆర్టిస్టులను వినియోగించుకోకపోయినా, తన డబ్బింగ్ తానే స్వయంగా చెప్పుకున్నప్పటికీ, బాలీవుడ్ లో తాను పూర్తిగా కలిసిపోయాననే ఫీలింగ్ కలగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

సౌత్ నుంచి వచ్చిన నటిగా తనను కొందరు వేరేలా చూశారని, తన నేపథ్యాన్ని తక్కువ చేసి చూసిన సందర్భాలు కూడా ఎదురయ్యాయని రెజీనా తెలిపారు. కొందరి ప్రవర్తన, మాట్లాడే తీరు తనను అసౌకర్యానికి గురి చేసిందని, అవన్నీ తనను ఒక బయటి వ్యక్తిలా చూపించేవని, వేరే పరిశ్రమ నుంచి వచ్చానని భావించి కొందరు తనను దూరంగా పెట్టారని కూడా రెజీనా వ్యాఖ్యానించారు.

అయితే బాలీవుడ్ మొత్తం అలాంటిదే కాదని కూడా రెజీనా ఈ సందర్భంగా క్లారిటీ ఇచ్చారు. అందరూ ఒకేలా ఉండరని, తనకు మద్దతుగా నిలుస్తూ, గౌరవించిన వాళ్లు కూడా ఉన్నారని ఆమె పేర్కొన్నారు. కొత్త వాతావరణం, కొత్త పని విధనం, కొత్త వ్యక్తులతో కలిసి వర్క్ చేయడం మొదట్లో భయాన్ని, టెన్షన్ ను కలిగించిందని చెప్పిన రెజీనా, పని చేసిన ప్రతీ ఇండస్ట్రీలోనూ తాను సౌకర్యవంతమైన వాతావరణాన్ని సృష్టించుకోవడానికి ప్రయత్నిస్తానని చెప్పారు. ఒకసారి ఒక రకమైన పాత్రలో కనిపిస్తే, అదే ఇమేజ్ పడిపోతుందని, ఇండస్ట్రీలో మహిళల విషయంలో ఇదెక్కువగా కనిపిస్తుందని, అందుకే కమర్షియల్ సినిమాలకే పరిమితమవకుండా, విభిన్న పాత్రలు చేయాలనే తపన తనలో ఎప్పుడూ ఉంటుందని ఆమె చెప్పారు. 16 ఏళ్ల వయసులోనే నటిగా కెరీర్ ను స్టార్ట్ చేసిన రెజీనా, ఇప్పుడు 35 ఏళ్ల వయసులో తన అనుభవాలతో ఎంతో నేర్చుకున్నట్టు చెప్తున్నారు. ఇండస్ట్రీలో ఉండటం అంత ఈజీ కాదని, తాను చాలా కూల్ పర్సన్ అయినప్పటికీ కొన్నిసార్లు మనసులోని అనుభవాలు మనపై ప్రభావం చూపుతాయని, నేర్చుకుంటూ, మర్చిపోతూ, మళ్లీ నేర్చుకుంటూ కెరీర్లో ముందుకెళ్తున్నానని రెజీనా చెప్పుకొచ్చారు. మొత్తానికి రెజీనా ఎన్ని సవాళ్లు ఎదురైనా వాటిని అధిగమిస్తూ తన ప్రయాణాన్ని కొనసాగిస్తూ, టాలెంట్ కు లిమిట్స్ ఉండవని ప్రూవ్ చేస్తున్నారు.



# ఆ అనుభవం ఇప్పుడు పనికొచ్చింది



వరుస ప్రయోగాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు సుహాస్ ఇప్పుడు పూర్తి స్థాయి వినోదాత్మక పాత్రతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన నటించిన తాజా చిత్రం హే బల్‌వంత్ ఫిబ్రవరి 20న విడుదలకు సిద్ధమవుతోంది. మొదట హే భగవాన్ పేరుతో ప్రారంభమైన ఈ సినిమాకి సెన్సార్ సూచనల మేరకు టైటిల్‌ను మార్చారు. భగవాన్ అనే పదానికి ధార్మిక అర్థం వచ్చే అవకాశం ఉందని భావించి, కథా కాన్సెప్ట్‌ను పరిగణనలోకి తీసుకుని హే భగవంత్ గా డిసైడ్ చేసినట్టు సుహాస్ తెలిపారు. చిత్ర ప్రమోషన్స్ లో యాక్టివ్ గా పాల్గొంటున్న సుహాజ్ తాజాగా మీడియా ముందుకొచ్చి ఈ సినిమా గురించి, తన నెక్ట్స్ ప్రాజెక్టుల గురించి పలు విషయాలను వెల్లడించారు.గోపీ అచ్చర దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాను త్రిశుల్ విజనరీ స్టూడియోస్ పతాకంపై బి. నరేంద్ర రెడ్డి నిర్మించారు. బన్నీ వాస్, వంశీ నందిపాటి కలిసి సమర్పిస్తున్న ఈ సినిమాలో శివానీ నగరం హీరోయిన్‌గా నటించగా, సీనియర్ నటుడు నరేష్, యాంకర్ స్రవంతి కీలక పాత్రల్లో కనిపించనున్నారు. పూర్తి స్థాయి అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ మూవీ తన కెరీర్‌లోనే ఫాస్ట్ గా పూర్తైన సినిమా అని సుహాస్ వెల్లడించారు.

చిన్నప్పటి నుంచే బిజినెస్ చేయాలని కలలు కనే ఓ యువకుడి కథే ఈ సినిమా అని, తండ్రి వ్యాపారాన్ని టేకప్ చేయడానికి ప్రయత్నించే సమయంలో ఎదురయ్యే సంఘటనలే కథకు మూలంగా ఉంటాయని, ఎంటర్టైన్మెంట్ తో పాటు ఎమోషన్స్ కు కూడా చోటు ఇచ్చిన ఈ కథ తనను వెంటనే ఆకట్టుకుందని సుహాస్ అన్నారు. సినిమా తాము ఊహించిన దానికంటే వంద రెట్లు బాగా వచ్చిందని, ఈ సినిమా తనకు సక్సెస్ ను అందిస్తుందని నమ్ముతున్నట్టు సుహాస్ చెప్పారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613